# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 186 పేజీలు - 8 శుక్రవారం 30 మే 2025


## ఒకే కుటుంబంలో కోవిడ్ నిర్ధారణ

**తొలి అక్షరం/రాజన్న సిరిసిల్ల,మే29:** సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలో కోవిడ్ కేసుల కలకలం పలువురిని ఆందోళన గురిచేస్తుంది. గ్రామానికి చెందిన ఒక కుటుంబంలో గత కొన్ని రోజులుగా జ్వరం, నాలుక రుచి,ముక్కు వాసన కోల్పోవడంతో సిరిసిల్ల జిల్లా ప్రధాన వైద్యశాలలో కోవిడ్ పరీక్షల కోసం వెళ్లారు. అక్కడ పరీక్షలు నిర్వహించడం లేదని ఆసుపత్రి బాధ్యులు చెప్పడంతో సిరిసిల్లలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కోవిడ్ పరీక్షలు చేయించుకున్నారు. పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో కుటు-ంబీకులు అప్రమత్తమయ్యారు. ఈ సంఘటనపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ఆఫీజాను వివరణ కోరగా రాపిడ్ టెస్టుల్లో పాజిటివ్‌గా వచ్చిందని కోవిడ్ నిర్ధారణ కోసం హైదరాబాద్ ల్యాబ్‌కు పంపించామని ప్రస్తుతం ఆ కుటు-ంబాన్ని క్వారం-టైన్‌లో ఉంచామని తెలిపారు. ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తగు జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు.

## పాక్‌తో యుద్ధం అర్ధంతరంగా

# ఎందుకు ఆపారు

●అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడికిఎందుకు తలొగ్గారు ●యుద్ధం ఆపితే అఖిలపక్షానికి ఎందుకు చెప్పలేదు ●గుండెధైర్యం ఉన్నవారే యుద్ధాన్ని గెలిపిస్తారు ●ఇందిరాగాంధీ పాక్‌పై అలాగే గెలిచారు ●జైహింద్ ర్యాలీలో సిఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



**తొలి అక్షరం/మేడ్చల్,మే29:** పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని చెప్పుకొచ్చారు. నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారని ప్రశ్నించారు. యుద్ధం చేయాలనుకున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని.. యుద్ధం ఆపేసినప్పుడు అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారని తెలిపారు. ఉగ్రవాదులను తుదముట్టించేవరకు

వివరాలు 2లో

## గద్దర్ అవార్డుల ప్రకటన

- ●ఉత్తమ చిత్రంగా కల్కి మూవీ
- ●ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్
- ●ఉత్తమ నటిగా నివేదా థామస్
- ●ఉత్తమ గాయనిగా శ్రేయా ఘోషాల్
- ●అవార్డుల వివరాలు ప్రకటించిన జయసుధ, దిల్‌రాజ్



## ప్రజల్లోకి విస్తృతంగా సంక్షేమ కార్యక్రమాలు

- రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి..సేకరణ
- ధాన్యం సేకరణలో భద్రాద్రి, ఖమ్మం రికార్డు
- ఎప్పుడూ లేని విధంగా ఇందిరమ్మ ఇళ్లకు ఐదు లక్షలు
- అధికారులతో సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి



**తొలి అక్షరం/ఖమ్మం,మే29:** అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మంలో ప్రభుత్వ పథకాల అమలుతీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా రానంత ధాన్యం దిగుబడి వచ్చిందని తెలిపారు. రికార్డు స్థాయిలో వస్తే.. అంతే స్థాయిలో సేకరిస్తున్నాం. సన్న వడ్లకు బోనస్ ఇవ్వడంలో ఎలాంటి లోపాలు జరగవద్దు.

వివరాలు 2లో



## నాజోలికి వస్తే బాగుండదు..

### - బిఆర్ఎస్‌కు కవిత వార్నింగ్

**తొలి అక్షరం/హైదరాబాద్,మే29:** ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా? అంటూ పరోక్షంగా మాజీ మంత్రి కెటిఆర్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. జైలుకు వెళ్లేటప్పుడే పార్టీకి రాజీనామా చేస్తానన్నానని.. కానీ, కెసిఆర్ వద్దని వాదించారని చెప్పారు.

వివరాలు 2లో

## 2న అసైన్డ్ భూములకు

# పట్టాల పంపిణీ

- ధరణి కష్టాలు రిపీట్ కాకుండా భూమాత
- భూసమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



**తొలి అక్షరం/ఖమ్మం,మే29:** జూన్2 న భూమి లేని నిరుపేద రైతులు ఎవరైతే అసైన్డ్ భూములను సేద్యం చేస్తున్నారో వారికి పట్టాలు ఇవ్వాలని ము ఖ్యమంత్రి నిర్ణయించినట్లు- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అధికారులతో జరిగిన సమావేశంలో పొంగులేటి కీలక సూచనలు చేశారు. ధరణిలో ఏర్పడ్డ ఇబ్బందులు మళ్ళీ రిపీట్ కావద్దని, ఎట్టి పరిస్థితుల్లో పొరపాట్లు- జరగొద్దని తెలిపారు. చిన్న చిన్న భూముల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశిం చారు. రెవెన్యూ అధికారులు సరదాల కోసం ఉద్యోగాలు చేయొద్దని స్పష్టం చేశారు. ఇది పేదల ప్రభుత్వం, అలసత్వం వహిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూలో ఎవరికీ సెలవులు ఇవ్వొద్దని సూచించారు. ఫారెస్ట్ అధికారులు

వివరాలు 2లో



## ఫోన్ ట్యాప్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు

- మూడ్రోజుల్లో ఇండియాకు రావాల్సిందే
- మాజీ ఐపిఎస్ ప్రభాకర్ రావుకు ఆదేశం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే29:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులోఐపీఎస్ అధికారి, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంలో కాస్త ఊరట లభించింది. ఈ కేసులో ఏ1గా ఉన్న ప్రభాకర్‌రావు.. ముందస్తు బెయిల్ కోసం సుప్రీంలో పిటిషన్ వేయగా.. గురువారం విచారణ జరిగింది. ప్రభాకర్ రావుకు తాత్కాలిక ముందస్తు బెయిల్‌ను సుప్రీం కోర్టు మంజూరు చేసింది. అలాగే ఇండియా వచ్చేందుకు పాస్ పోర్ట్‌ను కూడా సుప్రీం ధర్మాసనం మంజూరు చేసింది. మూడు రోజుల్లో

వివరాలు 2లో

## నీచ రాజకీయాలచేసే అలవాటు బిజెపికి లేదు

- పదేళ్లలో కెసిఆర్ ముంచితే..పదినెల్లో రేవంత్ ముంచాడు
- బిఆర్ఎస్ విలీనంపైతనకు తెలియదు
- కవిత మాటలను నమ్మడానికి సిద్దంగా లేరు
- కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతా
- మీడియాతో ఈటెల రాజేందర్ వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,మే29:** నీచ రాజకీయాలు చేసే అలవాటు బిజెపికి లేదని బిజెపి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నీచ రాజకీయాలు భాజపాకి అలవాటు లేదు. పదేళ్లలో కేసీఆర్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను నమ్మి మరోసారి మోసపోయారు. పక్కరాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంటే.. తెలంగాణ వెలవెలబోతోందని వ్యాఖ్యానించారు. అందుకే తెలంగాణలో భాజపా అధికారంలో ఉంటే బాగుండని ప్రజలు భావిస్తున్నారని ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో ఎవరూ కొత్తగా పార్టీ పెట్టబోరని, ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అర్థం కావడం లేదని తెలిపారు. భాజపా కార్యాలయంలో గురువారం ఆయన

వివరాలు 2లో

## అడ్డదారుల్లో బంగ్లా శరణార్ధులు

- ఆధార్ కార్డులు సహా సకల సౌకర్యాలు
- నేరాలుచేస్తూ ఇక్కడే ఉండేలా నైజీరియన్లు
- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆనంద్ వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,మే29:** హైదరాబాదులో నేరాలు చేస్తున్న నైజేరియన్స్‌ను డిపోర్ట్ చేస్తున్నట్లు- హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. డిపోర్టు చేసిన తర్వాత కూడా చాలా మంది నకిలీ పాస్‌పోర్ట్ లతో ఇండియాలోకి ప్రవేశిస్తున్నారని, అలాంటి వాళ్లను కూడా అరెస్ట్ చేస్తున్నట్లు- వెల్లడించారు. హైదరాబాద్ లో జోనల్ సైబర్ సెల్స్ ను ప్రారంభించిన కార్యక్రమంలో ప్రసంగించారు. నైజీరియన్లను వాళ్ళ దేశానికి డిపోర్ట్ చేస్తారని భయంతో ఏదో ఒక కేసులో ఇన్వాల్వ్ అవుతున్నారని సంచలన విషయాన్ని తెలిపారు. చివరికి 498 కేసులో అయిన ఉద్దేశపూర్వకంగా కేసు పెట్టించు కుంటున్నారని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. నైజేరియన్స్ పై కేసు నమోదు అయితే చట్టపరంగా డిపోర్ట్ చేయలేమని స్పష్టం చేశారు. వారిపై కేసు ట్రయల్ పూర్తి చేసి క్లోజ్ అయ్యే వరకు డిపోర్టు చేయలేమని వివరించారు.

వివరాలు 2లో

## నాజోలికి వస్తే బాగుండదు..

(మొదటి పేజీ తరువాయి)

లీకువీరులను పట్టుకోమంటే.. గ్రీకువీరులు దండెత్తారుని.. తన జోలికి వస్తే బాగుండదని వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఓ మునిగిపోయే నావ అని కవిత అన్నారు. 2013లో కాంగ్రెస్‌తో మాట్లాడానని.. అప్పటి నుంచి ఇప్పటివరకు మళ్లీ మాట్లాడలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపే అవసరం తనకు లేదని తెలిపారు."కెసిఆర్‌ను మేమే నడిపిస్తున్నామని చెప్పుకుంటున్నారు. కెసిఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లా మీరు. నాపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించలేదు. పార్టీ సోషల్ మీడియాలో నన్ను టార్గెట్ చేశారు. నా లేఖ లీక్ చేసిందెవరో చెప్పాల్సిందే.కెసిఆర్‌కు నోటీసులు వస్తే ఎందుకు నిరసనలు తెలపలేదు. ఇంకో నేతకు నోటీసులు వస్తే ఎందుకు హంగామా. నేను వాళ్లలా చిచోరా రాజకీయాలు చేయను, హుందాగా ఉంటా. పార్టీ చేయాల్సిన పనులు జాగృతి తరపున నేను చేస్తున్నా. పార్టీలో కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కనపెట్టడం లేదు. బిఆర్ఎస్‌లో కెసిఆర్ ఒక్కరే నాయకుడు. పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని అంగీకరించను" అని కవిత పేర్కొన్నారు.

## 2న అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

సంయమనం పాటించాలని తెలిపారు. గిరిజన రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు, ఒక్క కొత్త చెట్టు- కూడా నరక నివ్వొద్దని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇదే అదును చూసుకొని అటవీ అధికారులు చాలా ఇబ్బందులు గురిచేస్తు న్నారని.. ఇక నుంచి పోడు సాగుగూర్చి బానర్ ఐటమ్ కథనాలు రావొద్దన్నారు. పోడు భూముల విషయంలో ప్రభుత్వం చాలా క్లియర్ గా ఉందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారం ఉన్నా రాష్ట్రాలలో కూడా ఇంటికి 5 లక్షలు ఇవ్వడం లేదని.. పేదవాడికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, పైరవీలు చేయొద్దని తెలిపారు. ఒకటికి పది సార్లు చెప్తున్న అనర్హులకు కాకుండా ఇల్లు ఇస్తే సస్పెండ్ కాదు, అంతకన్నా పెద్ద శిక్ష ఉంటుందని హెచ్చరించారు. ఒక్క రూపాయి లంచం తీసుకున్న సహించేది లేదు... ఇందిరమ్మ ఇళ్ల ముసుగు లో ఇసుక అక్రమ రవాణా జరగ కుండా చూసుకోవాలన్నారు. నియోజక వర్గానికి 3500 ఇల్లు కాకుండా ఐటిడిఎ పరిధిలో ఇంకా పెంచుదామని తెలిపారు.

## అడ్డదారుల్లో బంగ్లా శరణార్థులు


(మొదటి పేజీ తరువాయి)

బంగ్లాదేశ్‌కి చెందిన పౌరులు కూడా శరణార్థులుగా ఇక్కడికి వస్తున్నారని.. ఈ వ్యవహారాన్ని కేంద్ర హోంశాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు- తెలిపారు. అడ్డదారుల్లో ఇక్కడ ఆధార్ పొందుతున్నట్లు- గుర్తించినట్లు- చెప్పారు. ఈ వ్యవహారంలో సాంకేతిక సమస్యలు ఉన్నాయన్నారు. ఉగ్రవాద లింక్స్ ఉన్న సమీర్ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తుందని సీపీ స్పష్టం చేశారు. హైదరాబాద్ లో ఎన్ఐఏ నాలుగు చోట్ల సోదాలు చేసిందని.. ఎన్ఐఏ విచారణ, సోదాలకు హైదరాబాద్ పోలీసుల సహకారం అడిగితే చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్ లో సమీర్ తో ఇంకా ఎవరెవరికి లింక్స్ ఉన్నాయనే అంశాన్ని ఎన్ఐఏ దర్యాప్తులో బయటికి వస్తాయని తెలిపారు. అలాగే.. ఫోన్ టాపింగ్ కేసులో విచారణ కొనసాగుతుందని సీవీ ఆనంద్ వివరించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తామని..ప్రస్తుతానికి ఉన్న చర్యలు అన్ని హోల్డింగ్ లోకి వెళ్లిపోతాయన్నారు. కొత్త పాస్‌పోర్టు జారీ పక్రియ మొత్తం కూడా విదేశీ వ్యవహారాల శాఖ చూసుకుంటుందని.. పాస్‌పోర్టు ఎప్పుడు ఎలా జారీ చేస్తారనే విషయాన్ని తాము కూడా తెలుసుకోవాలన్నారు. ఇంటర్‌పోల్, డిస్పోర్ట్ ఇతర ఇతర చర్యలు అన్ని కూడా హోల్డింగ్ లోకి పోతాయని వెల్లడించారు.

## ప్రతికూల వాతావరణం

### - ప్రధాని సిక్కిం పర్యటన రద్దు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే29:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ సిక్కిం పర్యటన రద్దయింది. వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఆయన సిక్కిం పర్యటన రద్దు అయింది. అయితే సిక్కిం 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా తన సందేశం వినిపించారు. రూ.750 కోట్ల ప్రాజెక్టులను ఆయన ప్రారంభించనున్నారు. కాగా గురువారం నుంచి మూడు రోజుల పాటు- ప్రధాని మోదీ ఐదు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. 6 బహిరంగ సభలతో పాటు- రోడ్ షోలు నిర్వహించనున్నారు. సిక్కిం, పశ్చిమ బెంగాల్, బిహార్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్ లో ప్రధాని పర్యటించనున్నారు. వివిధ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతంపై తన సభల్లో ప్రధాని మోదీ ఫోకస్ చేయనున్నారు. ఈ క్రమంలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో ఈరోజు మోదీ సిక్కిం పర్యటన రద్దయింది. తర్వాత ఆయన రాష్ట్రాల పర్యటన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## పాక్‌తో యుద్ధం అర్ధంతరంగా ఎందుకు ఆపారు

(మొదటి పేజీ తరువాయి)

సైన్యానికి అండగా ఉంటామని తెలిపారు. ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలో గురువారం జై హింద్ యాత్ర నిర్వహించారు. బాచుపల్లి వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి జైహింద్ యాత్ర కొనసాగింది. జై హింద్ యాత్ర అనంతరం నిజాంపేట కొలన్ గోపాల్‌రెడ్డి కన్వెన్షన్‌లో ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ.. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధంతరంగా ఆపేశారా అని నిలదీశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపానని ప్రకటించారని గుర్తుచేశారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపేశారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. పీవోకేను స్వాధీనం చేసుకోవాలని మోదీతో తాము చెప్పామని అన్నారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను ఓడించామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. భారత్ వైపు ఎవరు కన్నెత్తి చూసినా కనుగుడ్లు పీకేస్తామని.. చైనాకు ఇందిరాగాంధీ వార్నింగ్ ఇచ్చారు. గతంలో యుద్ధం ఆపాలని ఇందిరాగాంధీని అప్పటి అమెరికా అధ్యక్షుడు బెదిరించారు. ఇందిరాగాంధీ అమెరికా బెదిరింపులకు లొంగలేదు. నాటి ఇందిర యుద్ధతంత్రాన్ని ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. ఇందిరాగాంధీని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలి. 1967 చైనా, 1971లో పాకిస్థాన్‌ని ఓడించినందుకా కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. మోదీకి వీరతిలకం దిద్ది పాకిస్థాన్‌పై యుద్ధం చేయాలని చెబితే.. ఎందుకు వెనుకడుగు వేశారో బీజేపీ నేతలే చెప్పాలి. ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. మీ సొంత వ్యవహారం కాదు. భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు- పెడతారా. యుద్ధం అంటే ఉపన్యాసాలు చెప్పడం కాదు. దేశ ప్రజలకు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి. భారతదేశ భద్రత విషయంలో అందరం ఏకమవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్ణయాలకు అండగా నిలిచామని ఉద్ఘాటించారు. దేశంపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పేట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కుట్ర చేసి కొడంగల్‌లో తనను ఓడిస్తే.. 14 రోజుల్లోనే మల్కాజ్‌గిరిలో ఎంపీగా గెలిపించారని ఉద్ఘాటించారు. అనంతరం తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికయ్యానని.. ఇప్పుడు తెలంగాణ సీఎంగా ప్రజల ముందుకువచ్చానని గుర్తుచేసుకున్నారు. మేం నిర్వహించిన ర్యాలీ ఎన్నికలు, ఓట్ల కోసం కాదు..సైనికుల ఆత్మ స్థయిర్యం, ఆత్మగౌరవం నిలబెట్టడానికి. కాలం చెల్లిన రూపాయి ప్రధాని మోదీ. దేశానికి రాహుల్‌గాంధీ నాయకత్వం అవసరం. బలూచిస్థాన్‌ను విడగొట్టి మరో దేశంగా చేయమన్నాం. ఇది చేతకాదు కానీ.. కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. యుద్ధంలో ఎన్ని రఫెల్ విమానాలు నేలకూలాయో లెక్క చెప్పండి. పాక్‌ను ఓడించాలంటే ఇందిరాగాంధీ మార్గంలో..నడవాలని ప్రధాని మోదీకి సూచించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# గద్దర్ అవార్డుల ప్రకటన



- **ఉత్తమ చిత్రంగా కల్కి మూవీ**
- **ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్**
- **ఉత్తమ నటిగా నివేదా థామస్**
- **ఉత్తమ గాయనిగా శ్రేయా ఘోషాల్**
- **అవార్డుల వివరాలు ప్రకటించిన జయసుధ, దిల్‌రాజ్**

**తొలి అక్షరం/హైదరాబాద్,మే29:** గద్దర్ అవార్డుల విభాగంలో ఉత్తమ చిత్రంగా కల్కి, ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా నివేదా థామస్, ఉత్తమగాయనిగా శ్రేయా ఘోషల్ ఎంపికలయ్యారు. తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ప్రకటించింది. ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుతో కలిసి జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ మీడియా సమావేశంలో 2024కు సంబంధించిన అవార్డులను ప్రకటించారు. మొత్తం 1248 నామినేషన్లను పరిశీలించిన కమిటీ-.. విజేతలను ఎంపిక చేసింది. తెలంగాణ యుద్ధ నౌక, దివంగత ఉద్యమ నేత గద్దర్ పేరు మీద.. సినీ రంగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఈ అవార్డులు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. గతంలో ఉన్న నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా తొలిసారి గద్దర్ అవార్డులు అందజేయనున్నారు. ఉత్తమ నటుడిగా అల్లుఅర్జున్, ఉత్తమ చిత్రంగా కల్కి సినిమాను కమిటీ ఎంపిక చేసింది. ప్రముఖ నటి జయసుధ నేతృత్వంలో సినీ అవార్డుల జూరి ఏర్పాటు- అయ్యింది. ఈ క్రమంలో గురువారం ఉదయం గద్దర్ తెలంగాణ సినిమా అవార్డుల వివరాలను అవార్డుల కమిటీ- చైర్మన్ జయసుధ ప్రకటించారు. దాదాపు 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం అవార్డులను ఇవ్వబోతోందని ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలు లేకుండా పారదర్శకంగా అవార్డులను ఎంపిక చేశామని జయసుధ చెప్పారు. అవార్డులు తమకు బూస్ట్ ఇస్తాయని.. ప్రభుత్వం తమకు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , భట్టి విక్రమార్క , కోమటిరెడ్డి , దిల్ రాజుకు ధన్యవాదాలు తెలియజేశారు. 14 ఏళ్ల అనంతరం అవార్డులు ఇవ్వటం సంతోషమన్నారు. బెస్ట్ ఆఫ్ బెస్ట్ కే అవార్డులు వస్తున్నాయని అన్నారు. జూన్ 14న హైటెక్స్‌లో అవార్డుల ప్రదానం జరుగుతుందన్నారు. అలాగే 2014-23 సంవత్సరాలకు సంబంధించిన అవార్డులను త్వరలో ప్రకటిస్తామన్న జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ వెల్లడించారు.గద్దర్ అవార్డులు దక్కిన వివరాలు ఇలా ఉన్నాయి.ఉత్తమ చిత్రం - కల్కి, ఉత్తమ రెండో చిత్రం - పొట్టేల్, ఉత్తమ మూడో చిత్రం - లక్కీభాస్కర్, ఉత్తమ నటుడు - అల్లు అర్జున్ (పుష్ప-2), ఉత్తమ నటి - నివేదా థామస్ (35 చిన్న కథకాదు), ఉత్తమ డైరెక్టర్ - నాగ్ అశ్విన్ (కల్కి), ఉత్తమ సహాయ నటుడు - ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం), ఉత్తమ సహాయ నటి - శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్‌బ్యాండ్), ఉత్తమ హాస్యనటుడు - సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా), ఉత్తమ సంగీత దర్శకుడు - భీమ్స్ (రజాకార్), ఉత్తమ స్టోరీ రైటర్ - శివ పాలడుగు, ఉత్తమ స్క్రీన్ ప్లే - వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్), ఉత్తమ గాయకుడు - సిద్ధ్ శ్రీరామ్ (ఊరుపేరు భైరవకోన), ఉత్తమ గాయని - శ్రేయా ఘోషల్ (పుష్ప-2), ఉత్తమ కొరియోగ్రాఫర్ - గణేష్ ఆచార్య (దేవ), స్పెషల్ జ్యూరీ అవార్డు - దుల్కర్ సల్మాన్ (లక్కీభాస్కర్), స్పెషల్ జ్యూరీ అవార్డు - అనన్య నాగళ్ల (పొట్టేల్), బెస్ట్ డెబ్యూ ఫిల్మ్ డైరెక్టర్ - యధువంశీ (కమిటీ- కుర్రాళ్లు), 2024 ఉత్తమ బాలల చిత్రం - 35 చిన్న కథకాదు, బెస్ట్ ఎన్విరాన్‌మెంట్ - హెరిటేజ్-హిస్టరీ విభాగం - రజాకార్, నేషనల్ ఇంటెగ్రిటీ- సోషల్ అప్‌లిఫ్ట్ విభాగం - కమిటీ- కుర్రాళ్లు

## ప్రజల్లోకి విస్తృతంగా సంక్షేమ కార్యక్రమాలు

(మొదటి పేజీ తరువాయి)

పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు. పేదల ఇంటి నిర్మాణానికి గత భారాస ప్రభుత్వం కూడా రూ.5 లక్షలు ప్రక టించింది. కానీ పదేళ్లలో ఒక్కరికి కూడా ఇవ్వ లేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పార దర్శకంగా జరగాలి. పూర్తిస్థాయిలో భూభారతి అమలుకు సిద్ధం అవుతున్నాం. ధరణిని రద్దు చేస్తామని ఎన్నికల అజెండాలోనే పెట్టాం అని భట్టి విక్రమార్క తెలిపారు. అధికారులతో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని జిల్లాలకు సంబంధించిన ఇంఛార్జ్ మంత్రులు సమావేశాలు ఏర్పాటు- చేసుకుంటున్నారు.. 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం కొనుగోలులో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముందజలో ఉంది.. వారం రోజుల్లో నగదు కూడా వారి అకౌంట్లలో జమ,ఏశాం.. గతంలో 2, 3 నెలలు అయిన నగదు వేసేవారు కాదు అని ఆరోపించారు. దీనికి అధికారులకు అభినందనలు.. అలాగే, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి.. దేశంలో ఎక్కడ లేని విధంగా 5 లక్షల రూపాయలతో ఇళ్లు శాంక్షన్ చేశాం.. నియోజకవర్గానికి 3500 ఇల్లు కేటాయించడం గొప్ప విషయం.. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి హౌసింగ్ మంత్రి కసరత్తు చేస్తున్నారు.. 4 లక్షల 56 వేల ఇళ్లకు నిర్మాణాలు చేపడుతున్నాం అని భట్టి విక్రమార్క తెలిపారు. అలాగే, సీజన్ మొదలైంది కాబట్టి విత్తనాల పంపిణీ మంచిగా జరగాలి.. నకిలీ విత్తనాలు అమ్మేవారికి జిల్లాలో పుట్టగతులు ఉండవు అని ఉప ముఖ్యమంత్రి భట్టి వార్నింగ్ ఇచ్చారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారు తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొవల్సి వస్తుందన్నారు. ఇక, ధరణి పోర్టల్ ను పదేళ్లు చూశాం.. ధరణిలో బంధించిన వాటిని బయటకు తీసుకుని వచ్చేది, ప్రజలకు సరళమైన, న్యాయమైన హక్కులన్నింటినీ కాల రాసిన చట్టం ధరణి అని ఆరోపించారు. ధరణినీ తొలగిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం, దానికి తగ్గట్టు-గానే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కసరత్తు చేశారు.. అందుకే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం పేదలకు అనుకూలంగా ఇది పని చేస్తుందని డిప్యూటీ- సీఎం విక్రమార్క పేర్కొన్నారు. ఇక, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన పెద్ద ఎత్తున నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్లు జాగ్రత్తగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించాలి అన్నారు. ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలి.. రాజీవ్ యువ వికాసానికి సంబంధించి లిస్ట్ మొత్తం ఇంఛార్జ్ మంత్రికి అప్పగించాలి అని సూచించారు. అధికారులు ఎక్కడ కూడా ఉదాసీనత వ్యక్త పర్చొద్దు.. గతంలో ఉన్న ప్రభుత్వం అన్ని విభాగాలను గాలికి వదిలి వేసింది.. బడ్జెట్ పరంగా ఏ ఇబ్బంది లేదు, పూర్తి స్థాయిగా నిధులు విడుదల చేస్తామన్నారు. సీజన్ వ్యాధులకు సంబంధించి కలెక్టర్లు సీరియస్ గా పని చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. తాగునీరు లీకేజీలపై శ్రద్ధ వహించాలని, ఆసుపత్రుల్లో సేవలు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. గతంలో ప్రభుత్వాలు విభాగాలను గాలికి వదిలేశాయి. కానీ ప్రస్తుతం బడ్జెట్ పరంగా ఎలాంటి ఇబ్బంది లేదు, నిధులు విడుదల చేస్తాం అన్నారు. పదేళ్లు వెనుకపడ్డాం. ఇప్పుడు పరుగులు పెట్టక తప్పదు. లక్ష్యాలను చేరుకోవాలంటే ఇదే మార్గం అంటూ భట్టి స్పష్టమైన సందేశం ఇచ్చారు.కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## నీచ రాజకీయాలచేసే అలవాటు బిజెపికి లేదు

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. భాజపా స్టేట్ ఫైట్ తప్ప.. స్ట్రీట్ ఫైట్ చేయదు. అప్పుల ఊబి నుంచి రాష్ట్రం బయటపడాలంటే భాజపా అధికారంలోకి రావాలన్నారు. కవిత తెలంగాణ వాదులను కలవడం నేరం కాదు..కానీ, నాయకులు, కుటుంబీకుల ఫోన్లు ట్యాప్ చేయడం మాత్రం నేరం. ఇవన్నీ నేర్పించింది కేసీఆర్ కాదా? నేతల మధ్య కంచెలు నాటింది కేసీఆర్.. దాన్ని రేవంత్ కొనసాగిస్తున్నారు. కేసీఆర్ ఎదురుపడితే నమ స్కారం పెడతా.. అది సంస్కారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు బాధ్యతాయతమైన ఎంపీగా, ఆర్థికశాఖ మాజీ మంత్రిగా హాజరవుతానని ఈటల తెలిపారు.భారాస.. భాజపాలో ఎందుకు విలీనమవుతుంది. మేమెందుకు వారిని చేర్చుకుంటాం. ఉద్యమకారులను కలిసి ఎమ్మెల్సీ కవిత ఏం చేస్తారు. కవిత దగ్గర ఉద్యమకారుల జాబితా ఉందా? మావోయిస్టుల అంశంపై కేసీఆర్ ద్వంద్వ వైఖరి కనబరిచారు. అధికారంలోకి రాకముందే జైలుకు వెళ్లి.. కూర రాజన్నను కలిశారు. అధికారంలోకి వచ్చాక నెల రోజుల్లోనే ఆయనలో భూమికి, ఆకాశానికి మధ్య ఉన్నంత తేడా వచ్చింది. ఇటీవల నిర్వహించిన భారాస సమావేశంలో అపరేషన్ కగార్ ఆపాలని కేంద్రానికి లేఖ రాస్తానన్నారు రాశారా అని ఈటల ప్రశ్నించారు. ఇకపోతే కొత్తగా ఎవరు పార్టీ పెట్టినా నమ్మే పరిస్థితి లేదని ఈటల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ, బీజేపీలో కలుపుతున్నారన్న వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత జైల్లో ఉన్నప్పుడు విలీనం కోసం బీఆర్ఎస్ ప్రయత్నం చేయొచ్చన్నారు.. బీజేపీ నుంచి ఎవరూ ప్రయత్నించలేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను కలుస్తానని కవిత అంటోందని.. కవిత కలిసి ఏం చేస్తదని విమర్శించారు. అందులో కొందరు చనిపోయారని.. కొందరు ఇంకెక్కడో ఉన్నారో తెలియదు, మరి కొందరు పార్టీలు మారారని చెప్పారు. రాష్ట్రాన్ని పదేళ్లలో కేసీఆర్ ముంచితే.. పది నెలల్లోనే రేవంత్ ముంచాడని ఎద్దేవా చేశారు. వీళ్లకు మరోసారి ఓటు వేయద్దొని ప్రజలు డిసైడ్ అయ్యారన్నారు. పక్క రాష్ట్రం కేంద్ర సహకారంతో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని.. ఇక్కడ మాత్రం అప్పులతో ఇబ్బంది పడే పరిస్థితి దాపురించిందన్నారు. రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ వస్తేనే సాధ్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు. కవిత విలీనం కామెంట్లపై ఈటల రాజేందర్ స్పందించారు.. గాలి వార్తలకు నేను ఏం సమాధానం చెప్పాలి.. తెలిస్తే చెబుతా కానీ, తెలియకుండా ఏం చెప్పాలి.. నేను జిమేదార్ ఉన్న రాజకీయ నాయకుడిని.. వాస్తవం ఉంటే మాట్లాడతా, లేకుండా మాట్లాడనని స్పష్టం చేశారు.

# ఫోన్ ట్యాప్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇండియా రావాలని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా విచారణకు పూర్తిగా సహకరించాలని ప్రభాకర్ రావుకు న్యాయస్థానం ఆదేశించింది. మూడు రోజుల్లో ఇండియా వచ్చి దర్యాప్తునకు సహకరిస్తా అని వెంటనే అండర్ టేకింగ్ ఇవ్వాలని జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం ఆదేశించింది. ఇప్పటికిప్పుడు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం ఆదేశించింది. ఇలాంటి కేసుల్లో ముందస్తు బెయిల్ అంశంపై తదుపరి విచారణ చేపడతామని సుప్రీంకోర్టు వెల్లడించింది. కాగా.. ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ గతంలోనే తెలంగాణ కోర్టులో ప్రభాకర్ రావు పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ ఇస్తే ఇండియాకు తిరిగి వస్తానని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. ప్రభాకర్ రావుకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ క్రమంలో మే 9న హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేశారు ప్రభాకర్ రావు. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే భారత్‌కు తిరిగి వస్తానని పిటిషన్‌లో వెల్లడించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారించిన సుప్రీం ధర్మాసనం.. ప్రభాకర్ రావుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో పాటు- వెంటనే ఇండియాకు తిరిగి రావాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. . తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలంటూ అమెరికాలో ప్రభాకర్ రావు పిటిషన్ వేయగా.. అందుకు అమెరికా ప్రభుత్వం తోసిపుచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు జూన్ 20 లోపు కోర్టులో హాజరుకావాలని లేదంటే ప్రకటిత నేరస్థుడిగా ప్రకటిస్తామంటూ నాంపల్లి కోర్టు ఇటీ-వల స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు ఇంటి గోడకు పోలీసులు నోటీ-సులు కూడా అంటించారు. ఇలా ప్రకటిస్తే ప్రభాకర్ రావు ఆస్తులను కూడా జప్తు చేసే అధికారం దర్యాప్తు సంస్థకు ఉంటుంది.

# ఇంటిగ్రేటెడ్ గురుకులం మంజూరు చేయడం హర్షణీయం

- సీఎం,డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే పటాలకు పాలభిషేకం
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) మే29:** పాలకుర్తి నియోజకవర్గానికి ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని మంజూరు చేయడం హర్షినీయమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్‌లు అన్నారు.పాలకుర్తి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలను ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తొర్రూర్ డివిజన్ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి లా చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద బిడ్డలకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలని సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తుందన్నారు.ప్రజా ప్రభుత్వంలోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే నియోజకవర్గ అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని, ఝాన్సీ రెడ్డిలు 18 నెలల కాలంలోనే వందల కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మేకల కుమార్,చెవిటి సధాకర్,పింగిలి ఉష,బూర్గుల ప్రశాంతి, బిక్షం గౌడ్,దొంగరి శంకర్,నల్లపు రాజు, వెన్నెం సోమిరెడ్డి,సహదేవ్,ఇమ్మడి శ్రీనివాస్,రాజేష్ యాదవ్,ప్రవీణ్ యాదవ్,రమేష్ నాయక్,మహేష్ యాదవ్, బానోత్ సాగర్, గిరిధర్,వెలుగు మహేశ్వరి,తాటికాయల రాణి, అనిత,నల్ల మాస మహేష్,చిదిరాల రవి, వెంకటయ్య, అభిరామ్,రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# 11 ఓ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బాల , బాలికలకు యోగ అవగాహన సదస్సు

- తొర్రూర్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి కిరణ్ కుమార్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) మే 29:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాలలో గురువారం రాజారావు పార్కు నందు తొర్రూర్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు వయోవృద్ధులు మరియు బాల బాలికలకు యోగ అవగాహన కార్యక్రమంపై ప్రత్యేకంగా నిర్దేశించబడిన యోగాసనాలను అభ్యాసం చేయించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.యోగా వల్ల వయోవృద్ధులకు పిల్లలకు కలిగే ఉపయోగాలను వివరించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు మురళీకృష్ణ, స్పందన తదితరులు పాల్గొన్నారు

# తొర్రూర్‌లో ఉచిత వైద్య శిబిరం జూన్ 1న వైద్య సేవల మేళా

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) మే 29:** ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని,హెచ్ఆర్ జెఆర్ ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ మరియు అజరా హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 1వ తేదీన తొర్రూర్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు, ఈ శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తొర్రూర్ లోని జడ్పి హైస్కూల్ ప్రాంగణంలో జరగనుంది.ఈ వైద్య శిబిరంలో సీనియర్ వైద్యులు వివిధ విభాగాల్లో సేవలు అందించనున్నారు. జనరల్ మెడిసిన్, షుగర్, బీపీ, ఈసీజీ, థైరాయిడ్ పరీక్షలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు, పిల్లల వైద్యం, కంటి పరీక్షలు మరియు ఉచిత కళ్లద్దాల పంపిణీ, చర్మ, నరాల సంబంధిత చికిత్సలు, క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. అలాగే అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు హెచ్ఆర్ జెఆర్ ట్రస్ట్ ఫౌండర్ , ఛైర్‌పర్సన్ శ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించనున్నారు.ప్రజలందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ ఆరోగ్యాన్ని పరీక్షించించుకోవాలని, మరిన్ని వివరాల కోసం క్రింది నంబర్లకు సంప్రదించవచ్చు:80969 82081, 93910 09739






# రైతులు ఎవరు నకిలీ విత్తనాల బారిన పడొద్దు

- నూతన విత్తన చట్టంపై అవగాహన సదస్సు
- పాల్గొన్న డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యులు



**తొలి అక్షరం/మరిపెడ మే 29:** నూతన విత్తన చట్టంను రూపొందించి నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న నూతన విత్తన చట్టంపై ముసాయిదా సమావేశాన్ని గురువారం మరిపెడలో ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో 1966 లో ఏర్పాటుచేసిన విత్తన చట్టం అమలులో ఉందని,ఈ విత్తన చట్టం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉందని పేర్కొన్నారు. ఈ చట్టంలోని కొన్ని లొసుగుల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.దీనిని అరికట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం సమగ్ర విత్తన చట్టం తెచ్చేందుకు నిర్వహించిందన్నారు. అందులో భాగంగా ఏడుగురు సభ్యులతో కూడిన డ్రాఫ్టింగ్ కమిటీని నియమించిందని తెలిపారు. డ్రాఫ్టింగ్ కమిటీ లోని సభ్యులు రాష్ట్రంలోని పలు జిల్లాలలో రైతులతో సమావేశాలు నిర్వహించి ముసాయిదా తీర్మానాన్ని జూన్ 30 లోపు ప్రభుత్వానికి అందజేయనున్నట్లు వివరించారు. రాష్ట్రంలో సమగ్ర విత్తన చట్టం అమల్లోకి వస్తే రైతులకు నాణ్యమైన వంగడాలు అందుబాటులోకి రావడమే కాకుండా, నకిలీ విత్తనాల బాధ తప్పుతుందని, పంట నష్టపరిహారం త్వరగా అందుతుందని వివరించారు.అనంతరం ప్రముఖ న్యాయవాది,రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ సంఘం సభ్యులు మేక సునీల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పరిచిన ముసాయిదా కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతుల సూచనలు,వ్యవసాయ నిపుణుల సలహాలు తీసుకోనున్నట్లు తెలిపారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని, సమగ్ర విత్తన చట్టంతో అన్నదాతలకు ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో సమగ్ర విత్తన చట్టం బిల్లును ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దొంతి నరసింహ రెడ్డి, వెర్మరెడ్డి ప్రవీణ్ రెడ్డి, జీవన్ రెడ్డి, రెడ్డి,మల్లేష్ యాదవ్,లక్ష్మ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ముదిరెడ్డి గోపాల్ రెడ్డి,కుడితి వెంకట రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులు జాతి చైతన్యం కోసం పాటుపడాలి

- విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో ముందుండాలి: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- వేముల నర్వ గ్రామంలో ముదిరాజ్ కమిటీ నిర్మించిన నూతన ముదిరాజ్ భవనం ప్రారంభోత్సవం
- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- కార్యక్రమంలో షాద్‌నగర్ తాలూకా యువత యూత్ అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్





**తొలి అక్షరం/కొత్తూరు, మే 29:** ముదిరాజ్ యువత జాతి చైతన్యం కోసం పాటుపడాలని, విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో ముందుండాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మండలం వేముల నర్వ గ్రామ ముదిరాజ్ కమిటీ పెద్దలు యువకులు కలిసికట్టుగా ముదిరాజ్ భవనం నిర్మించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు సంఘం గౌరవ అధ్యక్షులు చెట్ల జంగయ్య గౌరవ సభ్యులు అందే పైలయ్య అంచరాములు షాద్ నగర్ తాలూకా అధ్యక్షులు మంగ వెంకటేష్ కోశాధికారి కొండ యాదయ్య ముదిరాజ్, పల్గుడం మాజీ సర్పంచ్ ప్రభాకర్ ముదిరాజ్ చేగుర్ మాజీ సర్పంచ్ విటల్ ముదిరాజ్, షాద్ నగర్ తాలూకా యువత యూత్ అధ్యక్షులు, శ్రీధర్ వర్మ ముదిరాజ్, ఉపాధ్యక్షులు అశోక్ ముదిరాజ్, వీరితో పాటు వేముల నర్వ ముదిరాజ్ సంఘం నాయకులు పంతులు నర్సింలు ముదిరాజ్, కేశమౌని నర్సింలు ముదిరాజ్ గడ్డం మీద బిక్షపతి, వై బాబు ముదిరాజ్, రవి కుమార్ ముదిరాజ్ సాయిలు కార్యవర్గ సభ్యులు మానపాటి ప్రదీప్ కుమార్ వేణుగోపాల్ చల్లభరత్ నందిగామ అధ్యక్షులు మెకం రాజు కొత్తూరు అధ్యక్షులు మాసుల రామకృష్ణ కుడుముల బాలరాజ్, కౌన్సిలర్ దేవేందర్ ముదిరాజ్ అంతిరెడ్డి గూడగూడా యాదయ్య ముదిరాజ్ షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం మరియు ముదిరాజ్ సంఘం నాయకులు యువకులు, పెద్దలు ముదిరాజ్ మహిళా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ముదిరాజులు కలిసికట్టుగా ముందుకు సాగాలని జాతి చైతన్యం కోసం పాటుపడాలని గౌరవ శాసనసభ్యులు ఎమ్మెల్యే, శంకర్ అన్నారు. యువత ఉపాధ్యక్షులు మంగ అశోక్ మాట్లాడుతూ తెలంగాణలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజులు చైతన్యం కావాలని అందుకు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో ముందుండాలని అన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన కానిస్టేబుల్ మంగి రవి



**తొలిఅక్షరం/నెక్కొండ మే 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన చిన్న కోర్పుల్ గ్రామంలో విషాదంతో ఊరంతా సుఖః సముద్రంలో మునిగింది. చిన్న కొర్పోల్ గ్రామం లోని క్రీ,శే, మంగి వెంకన్న మంగి రామక్క కుమారుడైన మంగి రవి (34) భూపాలపల్లి లో కానిస్టేబుల్ గా పని చేస్తున్న మంగి రవి కి భార్య పావని,మూడు సంవత్సరాల అగస్త్య రాజు, మల్లీ 15 రోజుల బాబు పుట్టాడు. గత కొద్దిరోజులు గా అనారోగ్యంతో ఏ జి ఐ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది.దాంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నూరు తో చిన్న కొర్పోల్ గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. 15 రోజుల బాబుతో భార్య పావని ఏడుస్తుండడంతో గ్రామంలో గ్రామస్తులు అంతా శోక సముద్రంలో మునిగిపోయారు.



# చదరంగం క్రీడాకారులకు ప్రత్యేక శుభవార్త

- జూన్ 04న షాద్ నగర్ టౌన్ లెవెల్ చెస్ పోటీలు

**తొలి అక్షరం/షాద్ నగర్, మే 29:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గలో షాద్ నగర్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ జూన్ 04వ తేదీన షాద్ నగర్ పట్టణంలో చదరంగ పోటీలు నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ నిర్వాకులు ఆర్బిటర్ వానరసి జగన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ ప్రక్కనగల పతాంజలి యోగా సెంటర్ ఆవరణంలో షాద్ నగర టౌన్ లెవెల్ రెండవ చదరంగం పోటీలు నిర్వహించను న్నారు. ఈ చదరంగం పోటీలలో 7, 9, 11, 13, 15, 17 సంవత్సరాల వయసుగల బాలబాలికలు అందరికీ అవకాశం కల్పిస్తున్నారు. చదరంగ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రశంస పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులు పేర్లను నమోదు, ఇతర వివరాలకు 9346843126, 9666723582 నెంబర్లు సంప్రదించాలని కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

- ఆర్థిక సహాయం అందించిన జనసేన ఇన్చార్జి జరుపుల రాజు నాయక్, మాజీ సర్పంచ్ జగన్ నాయక్




**తొలి అక్షరం/కేశంపేట్, మే 29:** కేశంపేట్ మండలం లోని పుట్టవాని గూడా గ్రామనికి చెందిన గ్రామ్ పంచాయతీ సిబ్బంది వాటర్ మ్యాన్ క్యాసరం పాండు యాదవ్ మే నెల 28వ తేదీన మరణించడం జరిగింది. పాండు గ్రామానికి తన వంతు సహాయంగా ఎన్నో సేవలు చేయడం జరిగింది కనుక పుట్టవాని గూడా గ్రామ పెద్దలు జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ శ్ జరుపుల రాజు నాయక్ 5000/- రూపాయలు మరియు మాజీ సర్పంచ్ వి. జగన్ నాయక్. 4000/- రూపాయలు వారి కుటుంబానికి అందజేసి సహాయం చేయడం జరిగింది. ఈ ఆర్థిక సహాయం అందజేసే కార్యక్రమంలో వి. శ్రీను నాయక్, శ్రీశైలం, జంగా నారాయణ, పెద్దిని రాజు, పట్నం భాస్కర్, రెడ్యానాయక్, రాంచంద్రి, పెంటయ్య తదితరులు పాల్గొని పాండు ఆత్మకు శాంతి కలగాలని కోరారు.

# కరెంటు షాక్‌తో గృహిణి మృతి

**తొలి అక్షరం/రామన్నపేట మే 29:** విద్యుత్ ఘాతంతో గృహిణి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని కురుమవాడలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన ప్రకారం కురుమవాడకు చెందిన జూకంటి అనిత (30) రోజు మాదిరిగానే గురువారం ఉదయం తన ఇంట్లో ఉన్న నీటి సంపుకు ఉన్న విద్యుత్ మోటార్ ను ఆన్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడి కక్కడే మృతి చెందింది. ఆమెకు ఆరు సంవత్సరాలోపు, రెండు సంవత్సరాల వయసున్న ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఆమె భర్త జూకంటి మహేష్ వ్యవసాయమే వృత్తిగా జీవనం సాగిస్తు న్నారు. మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమో దు చేసుకొనిదర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ పిమల్లయ్య తెలిపారు.





## కవి దొంతరబోయిన దైవదీనం ముదిరాజ్‌ను సన్మానించిన గుత్తా సుఖేందర్ రెడ్డి

**తొలి అక్షరం/రామన్నపేట మే 29:** తెలంగాణవైతాళికుడు సుర వరం ప్రతాపరెడ్డి జయంతి సందర్బంగా తెలుగు భాష చైతన్య సమితి నిర్వహించిన కవిసమ్మేళనంలోశాసనమండలి అధ్యక్షులు గుత్తా సుఖేందర్ రెడ్డి చేత కవులకు సన్మానం చేసినారు అందు లో భాగంగారామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన కవి దొంతర బోయిన దైవ దినం ముదిరాజ్ ను సన్మానించినారు


## విద్యుత్ షాక్‌తో 8 గేదెలు మృతి



**తొలి అక్షరం మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 29:** మహబూబాద్ జిల్లా, ఇనుగుర్తి మండలం, చిన్న ముప్పారం గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే విద్యుత్ షాక్ తో 8 గేదెలు మృతి.వర్ష ప్రభావంతో తెగిపడిన విద్యుత్ వైర్లు మూడు రోజులైనా మరమ్మత్తులు చేయకపోవడం తో విద్యుత్ షాక్,నిర్లక్ష్యంగా వ్యవరించిన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలంటూ రైతుల డిమాండ్.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం

**- సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ..**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 29:** మహబూబాబాద్ నియోజకవర్గానికి 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయించినందుకు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా॥మురళీ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మరియు యువజన కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## జై హింద్ యాత్రలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**తొలి అక్షరం/షాద్ నగర్, మే 29:** పాకిస్థాన్ పై వీరోచిత పోరాటం చేసి విజయం సాధించిన సైనికులకు అభినందనలు తెలుపుతూ ఎఐసిసి పిలుపు మేరకు టిపిసిసి ఆధ్వర్యంలో నేడు హైద్రాబాద్ లోని మియాపూర్ బాచుపల్లి లోని కేజిఎఫ్ కన్వెషన్లో జరిగిన జై హింద్ కార్యక్రమనికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మంత్రులు, సహచర ఎమ్మెల్యే లతో కలసి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ విజయశాంతి, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాలొగొన్నారు.



## విత్తన విక్రయ కేంద్రాలపై తనిఖీలు

**● నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి వాహిని, మండల స్థానిక ఎస్సై రాజు**





**తొలి అక్షరం/దంతాలపల్లి మే 29:** మహబూబాబాద్ జిల్లా,దంతాలపల్లి మండల కేంద్రంలో గురువారం రోజు మండల వ్యవసాయ అధికారి వాహిని, స్థానిక మండల ఎస్సై రాజు విత్తన విక్రయ కేంద్రాల పై జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలో తాసిల్దార్, మండల వ్యవసాయ అధికారి, మండల ఎస్సై, వారి ఆధ్వర్యంలో గల టాస్కోఫోర్స్ టీం ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తుంటుందని కావున విత్తన డీలర్లు అందరూ కూడా తప్పకుండా స్టాక్ రిజిస్టర్లు మెయింటైన్ చేస్తూ ప్రతి రైతుకు విత్తన రసీదులను అందజేయాలని సూచించడం జరిగింది. అదేవిధంగా రైతులందరూ అధీకృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని గ్రామాల్లో ఎవరైనా లైసెన్సు లేకుండా విడిగా విత్తనాలు విక్రయం చేయాలని చూస్తే తప్పకుండా పోలీస్ శాఖ వారికి కానీ వ్యవసాయ శాఖ వారికి కానీ సమాచారం అందించాలని సూచించడం జరిగింది.

## తహసిల్దార్ కార్యాలయంలో రైతులు, విత్తన డీలర్లతో సమావేశం ఏర్పాటు

**● ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ అన్వేష్ రెడ్డి**



**తొలి అక్షరం/దంతాలపల్లి మే 29:** గురువారం రోజు దంతాలపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయనికి తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ అన్వేష్ రెడ్డి రావడం జరిగింది.ఈ పర్యటనలో భాగంగా వారు రైతులు మరియు విత్తన డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే నూతన విత్తన చట్టాలపై రైతుల వద్ద నుండి సలహాలు మరియు సూచనలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట సునీల్ కుమార్ అడ్వకేట్ అండ్ మెంబర్ అఫ్ తెలంగాణ ఫార్మర్స్ వెల్ఫేర్ కమిషన్, నరసింహారెడ్డి పాలసీ ఎక్స్పర్ట్ ఆన్ అగ్రికల్చర్ మరియు మండల వ్యవసాయ అధికారి వాహిని వివిధ గ్రామాల రైతులు,విత్తన డీలర్లు పాల్గొనడం జరిగింది.

## డివి నాయక్ అకాడమీలో కరెంట్ షాక్‌తో మృతి చెందిన కార్తీక్

**● కరెంట్ షాక్ తగిలి కార్తీక్ చనిపోయిన ఘటన పై స్పందించిన డిఎస్ ఎఫ్ ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్.**

**● కార్తీక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన.డాక్టర్ వివేక్..**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 29:** బుధవారం రాత్రి 11.00 గంటల సమయంలో మహబూబాబాద్ కేంద్రంలోని డి వి నాయక్ అకాడమీ కోచింగ్ సెంటర్ లో కార్తీక్ అనే విద్యార్థి కరెంటు షాక్ గురై మృతి చెందడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే డి ఎస్ ఎఫ్ ఐ నేతలు బాధితుడి పక్షాన అక్కడికి వెళ్ళి సమస్యను తెలుసుకొని మృతి చెందిన కుటుంబానికి న్యాయం జరిగే విధంగా ధర్నా చేయడం జరిగింది.వారికి అభినందనలు తెలియజేశారు.అదే విధంగా ప్రత్యేక చొరవ చూపి విచారణ జరిపిన మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్ కి కూడా ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా కోచింగ్ సెంటర్లపై ప్రత్యేక నజర్ పెట్టాలని తెలియజేశారు.బాధిత కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు.

## సబ్సిడీపై ఎరువులు,విత్తనాలు అందించాలి: బిఆర్ఎస్ జిల్లా నాయకులు యశిల్ గౌడ్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే29:** యాదాద్రి భువనగిరి జిల్లా రైతులకు సబ్సిడీపై ఎరువులు, నాణ్యమైన విత్తనాలు అందించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యషీల్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు వానాకాలం సీజన్ ప్రారంభమవుతున్న సందర్భంగా నకిలీ విత్తనాలు అమ్మే దుకాణాల పై టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, లైసెన్సులు లేని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను సీజ్ చేయాలన్నారు.ఎరువుల దుకాణాల్లో ధరల పట్టిక ఏర్పాటు చేసే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కాని రైతులందరికీ వెంటనే మాఫీ చేయాలని కోరారు. సీజన్ ప్రారంభంలోనే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.



## ఇందిరమ్మ అమృత పథకం ప్రారంభం

**● ఇందిరమ్మ అమృతం పథకాన్ని రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్కతో కలిసి ప్రారంభించిన మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్**





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 29:** గురువారం కొత్తగూడెం క్లబ్ నందు ఆడపిల్లలకు శక్తినిద్దాం ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఇందిరమ్మ అమృతం పథకాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి ధన సరి సీతక్క తో కలిసి ప్రారంభించిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అనంతరం ఐసిడిఎస్ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించి వేస్ట్ నుండి బెస్ట్ రూపొందించిన కళాకృతులను చూసి అభినందించారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్, మహిళ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ మరియు ఐటిడిఏ పిఓ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## డివి నాయక్ అకాడమీ యాజమాన్యంపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**● విద్యార్థి కార్తీక్ కుటుంబానికి 20 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి: ఎస్ఎఫ్ఐ డిమాండ్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 29:** మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంధసిరి జ్యోతి బసు, పట్ల మధు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి కార్తిక్ డెడ్ బాడీ ఉన్న మార్చురీ ముందు ధర్నా. వారు మాట్లాడుతూ డి వి నాయక్ అకాడమీ నిర్లక్ష్యం వల్లనే విద్యుత్ షాక్ తగిలి పదహారేండ్ల కార్తీక్ చనిపోవడం చాలా బాధాకరం వెంటనే అధికారులు స్పందించి డివి నాయక్ అకాడమీ రద్దు చేయాలి. డివి నాయక్ యజమాన్యం మీద చట్టపరమైన చర్యలు తీసుకోని కార్తీక్ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సింహద్రి,జిల్లా సహాయ కార్యదర్శి నిక్షిప్త, పట్టణ కార్యదర్శి గుండ్ల రాకేష్ జిల్లా నాయకులు సంజయ్, మురళి ,శరత్ మహేష్ ,వినోద్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వం విఫలం..

**● ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ఎదురుదాడి టిపిటిఎఫ్..**

**● టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్..**

**తొలి అక్షరం/నెల్లికుదురు/మే29:** ఉపాధ్యాయుల పెండింగ్ చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని టి పి టి ఎఫ్ మండల శాఖ ఖంగిస్తూ,ఆశాఖ జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్ ఆరోపించారు. 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని ఎమ్మార్సీ కార్యాలయం ముందు అధ్యక్షులు యాకయ్య ఆధ్వర్యంలో సంఘ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో అధ్యక్షులు యాకయ్యసంఘ కార్యదర్శి సంఘ శ్రీనివాస్ మాట్లా డుతూ,ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు, డీఏ లను ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే చెల్లిస్తామని ప్రకటించి 17 నెలలు గడుస్తున్న నేటి వరకు చెల్లించలే దని ,పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరి కొద్ది రోజుల్లో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్నందున గత విద్యా సంవత్సరంలో పాఠశాలలో పనిచేసిన స్కావెంజర్లకు పూర్తి వేతనాలు ఇప్పటివరకు చెల్లించలేదని వెంటనే వారికి వేతనాలు చెల్లించాలని, పాఠశాలలు పరిశుభ్రంగా ఉండేందుకు ప్రభుత్వం దోహద పడాలని, ఎస్ ఎస్ ఎ ఉద్యోగులు తమ డిమాండ్లను నెరవేర్చాలని నిర్వహించిన సమ్మెను విరమింప చేసే ప్రయత్నంలో వారి డిమాండ్ పరిష్కరిస్తామని,సమ్మె కాలానికి వేతనం చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగిదని నెలలు గడుస్తున్న సమ్మె కాలానికి వారికి వేతనం అందించకపోవడం సరి కాదని. సమగ్ర కుటుంబ సర్వే లో పాల్గొన్న ఎన్యుమరేటర్లకు రెమ్యునరేషన్ చెల్లించాలని ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించ మని కోరితే ప్రభుత్వం ఉద్యోగులపై అసహనం వ్యక్తం చేయడం దురదృష్టకరమని అన్నారు. జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వెంకటేశ్వర్లు మండల కమిటీ సభ్యులు ప్రవీణ్, నవీన్, రాజు పాల్గొన్నారు.



# ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశం









**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 29:** గురువారం హన్మకొండ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు,ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మేయర్ గుండు సుధారాణి,వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ అంజి రెడ్డి,ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, యశస్వినీ రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి, తదితరులతో కలిసి ధాన్యం కొనుగోళ్లు, సేకరణ, వ్యవసాయం, వర్షాకాలం ముందస్తు ప్రణాళికా, ఇద్దరమ్మ ఇండ్లు, భూ భారతి, వరంగల్ ఎయిర్ పోర్టు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సమీక్ష సమావేశంలో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ, కె.వీరబ్రహ్మాచారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి,డిఏఓ విజయనిర్మల, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి "జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్"లి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 1,67 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు గత ఏడాది 33, మెట్రిక్ టన్నులు మాత్రమే ఉందని, ఈ ఏడాది నాలుగు రెట్లు అధికంగా ధాన్యం దిగుబడి వచ్చిందని, అందుకు అనుగుణంగా జిల్లాలో (239) ధ్యానం కొనుగోళ్లు కేంద్రాల ద్వారా సేకరించినట్లు, ఇంకా కేవలం 3,600 మెట్రిక్ టన్నులు మాత్రమే బ్యాలన్స్ కలదని, రెండు మూడు రోజుల్లో పూర్తి చేస్తామని, జిల్లాలో సీడ్స్ డీలర్స్ తో ఇప్పటికే సమావేశాలు నిర్వహించామని, కల్తీ ఎరువులు అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారికి చెప్పడం జరిగిందన్నారు,యూరియా, డిఏపి తదితర ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఇందిరమ్మ ఇండ్లు పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పనులు వేగంగా పూర్తి చేస్తామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రొసీడింగ్స్ కాపీలు మంజూరు చేస్తామని , భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం-ద్వారా జిల్లాలో దంతాలపల్లి మండలం లో (627) దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అందులో (225) సాదా బైనామాలు ఉన్నాయని ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నూతన చట్టం ప్రకారం భూ సమస్యలు పరిష్కారంకు చర్యలు తీసుకుంటామని, కలెక్టర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి తెలిపారు,ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో కల్తీ ఎరువులు అమ్మకాలు చేస్తే పిడి యాక్ట్ కేసు నమోదు చేస్తామని, ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి తనిఖీ చేస్తామన్నారు,

# ధాన్యం కొనుగోలు పై కాళ్ళు మొక్కుతా బాంచన్ శీర్షికపై వివరణ

**• ధాన్యం కొనుగోళ్లు పై వచ్చిన కాళ్లు మొక్కుతము సార్, దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్లలో ధాన్యం కాంట పెట్టరా అనే శీర్షికలపై వివరంగా నివేదిక, రిజాయిండర్...**




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 29:** నరసింహులపేట కొనుగోలు కేంద్రం కు సంబంధించి 1712. మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా 1648 మెట్రి టన్నుల ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడం జరిగిందనీ, ఇంకను 67. మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే మిగిలి ఉంది. అట్టి ధాన్యాన్ని మిల్లులకు వెంటనే తరలించడం జరుగుతుందనీ, ఈట్టి కొనుగోలు కేంద్రంలో రోజు వారిగా రెండు నుండి మూడు వాహనాలు పంపడం జరుగుతుందనీ,ప్రభుత్వ సూచనలు ప్రకారం ధాన్యాన్ని పక్కగా కొనుగోలు చేస్తామని, ఐతే ధాన్యం మాచ్యూర్ రావడం లేదని 20 నుండి 24 వరకు వస్తుందని దానివల్ల మిల్లుకు పంపడం ఆలస్యం అవుతుందన్నారు,దంతాలపల్లి మండలం కుమ్మరి కుంట్ల కొనుగోలు కేంద్రంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షం వలన వెంకన్న అనే రైతు వడ్లు తడిచాయి, తడిచిన కారణంగా రైతు ఆందోళన చెంది తన వడ్లు కొనుగోలు చేయరేమో అనుకొని, కొందరి ప్రలోబాల మాటలు నమ్మి ధర్నా చేస్తే అతని వడ్లు కొనుగోలు చేస్తారని ఊహించుకొని అట్టి చర్యలకు పాల్పడ్డారు, ఇందులో ఎలాంటి వాస్తవము లేదు తడిసిన వడ్లను కూడా రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని, ఇంకా 107 ధాన్యం బస్తాలు మాత్రమే ఉన్నాయని అవి కూడా వెంటనే తరలించడం జరుగుతుందఅన్నారు,కానీ రైతులు అకాల వర్షాల గురించి ఆందోళన చెంది సెంటర్ ఇన్చార్జిల మీద ఒత్తిడి పెంచి తమ వడ్లను మిల్లులకు పంపమని కోరుచున్నారు, లేనియెడల ధర్నాలు, రాస్తారోకోలకు ఉపక్రమిస్తామని బెదిరించి అలాగే ధర్నాలకు రాస్తారోకో లకు పాల్పడుతున్నారు, ఈ విధంగా చేస్తే త్వరగా లారీలు సమకూరుస్తారని ఈ చర్యలకు పాల్పడుతున్నారు, వాస్తవానికి ఈ కేంద్రాలకు సంబంధించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడం పూర్తి అయ్యిందని, ఇకపై వచ్చే దాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని రైతులు ఎలాంటి ప్రలోభాలకు ఆందోళనలకు చెందాల్సిన అవసరం లేదని, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు దృష్ట్యా అన్ని వసతులు కల్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్, యంత్రాంగం ప్రత్యేక అధికారులను నియమించి వెంటవెంటనే ధాన్యం తరలించడానికి చర్యలు తీసుకుంటుందని వారు అన్నారు,

## ఈనెల 31 పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు వరంగల్‌లో ఘన స్వాగతం పలకాలి:జే, పి లత మాదిగ

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 29:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంఎంఎస్, ఎంఎస్పి మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి అధ్యక్షతగా ఎంఎంఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాదిగ మహిళా సమైక్య జాతీయ నాయకురాలు జే పి లతా మాదిగ, రాష్ట్ర నాయకురాలు పెద్ద గీత మాదిగ పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ చేసిన సేవలను దేశం గుర్తించి అత్యున్నతమైన పద్మశ్రీ అవార్డు ఈనెల 27 న్యూఢిల్లీలో అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా పద్మశ్రీ తీసుకొని మొట్టమొదటిసారిగా ఓరుగల్లు గడ్డమీద ఈనెల 31 వ తారీకున ఢిల్లీ నుండి వరంగల్ కు వస్తున్న సందర్భంగా వారికి ఘనమైన స్వాగతం పలకడం కోసం జిల్లాలోని ప్రతి మాదిగ పల్లె నుండి పెద్ద ఎత్తున మహిళలు తరలిరావాలని పిలుపునిచ్చారు, అదేవిధంగా సమాజంలోని ప్రతి ఒక్కరు తరలివచ్చి ఘన స్వాగతం పలకాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా మరో అతిథి గీతా మాదిగ,మాట్లాడుతూ జాతి ఆత్మ గౌరవం తెచ్చి దేశలో మాదిగలను గుర్తించేలా తీర్చిదిద్దిన ఇదే మా ఉద్యమ సూర్యుడు లిమందకృష్ణ మాదిగలికి జాతి మొత్తం రుణపడి ఉంటుంది, కాబట్టి జాతి మొత్తం వారిని సన్మానించుకోవడం స్వాగతం పలకడం మాదిగ ప్రజలు వాళ్ళ కర్తవ్యం గా భావించి ఈ నెల 31న వరంగల్ కు స్వచ్ఛందంగా కదిలి రావాలని పిలుపునివ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ, ఎం ఎస్ పి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా. జిల్లా అధికార ప్రతినిధి ఇనుగుర్తి మణమ్మ మాదిగ ,బోడ సుమిత్ర ,మంద సావిత్ర, గుండెల సరిత , కోళ్ల చంద్రకళ , గుంటుక రేణుక ,పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఫోటో గ్రాఫర్ పై జరిగిన దాడికి నిరసన వ్యక్తం చేసిన ఫోటోగ్రాఫర్లు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మేడిపల్లిలో ఫోటోగ్రాఫర్ పై జరిగిన దాడిని ఖండిస్తూ గురువారం రోజున మండల ఫోటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా స్టూడియోలు మూసివేసి ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ పెళ్లిళ్లలో ఫోటోగ్రాఫర్లు తన వృత్తి రీత్యా తన పని తాను చేసుకుంటూ ఉండగా కస్టమర్లకు సంబంధం లేకుండా ఇతర వ్యక్తులు వచ్చి మద్యం సేవించి మొబైల్ లో ఫోటోలు తీయాలని వాగ్వివాదానికి దిగుతూ అనుచిత వాక్యాలు మాట్లాడుతూ దాడులు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి దాడులను అరికట్టి, దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాయపురం నరసింహులు, ప్రధాన కార్యదర్శి కోల నరేష్, ఫోటోగ్రాఫర్లు ఇప్పకాయల ప్రభాకర్, శనిగరం శ్రీనివాస్, ఆకుబత్తిని ప్రభాకర్, గుండు మధుసూదన్, సీసా రాజేష్, అశోక్, వెంగల్ దాసు శ్రీకాంత్, గంజి వెంకటేష్, చింతల ఉదయ్, వట్టపల్లి శివ, వినయ్, భరత్ కుమార్, ఈశ్వర్, పాల్గొన్నారు.






## బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌నీ కలిసిన సుధీర్ కుమార్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగదారి సుధీర్ కుమార్ గురువారం రోజున హైదరాబాద్ తెలంగాణ భవన్లో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ నీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలపై చర్చించడం జరిగిందనీ అన్నారు.

## యంగ్ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేయడం గర్వకారణం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కృషితో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం. అంతర్జాతీయ ప్రమాణాలతో పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో బోధన అందించనున్న రెసిడెన్షియల్ స్కూలు ఆలేరుకు ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాం.నియోజకవర్గంలో నూతన సమగ్ర విద్యా వికాసానికి ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ దోహదపడుతుందని ఆకాంక్షిస్తున్నామనీ యాదాద్రి భువనగిరి జిల్లా ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఎలగందుల మహేష్ అన్నారు.

## ఏపీ మాజీ మంత్రి కుమారుని రిసెప్షన్లో పాల్గొన్న టీజీ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే29:** యాదాద్రి ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో గల శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో అమ్మ వారి ఆశీర్వచనం తీసుకునీ ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుని రిసెప్షన్లో పాల్గొన్నారు.

## టాటా ఏసీని ఢీకొన్న లారీ..

**- తీవ్రంగా గాయపడ్డ మరిపెడ కృష్ణ క్లాత్ స్టోర్ రామకృష్ణ..**

**తొలి అక్షరం/29 మహబూబాబాద్ జిల్లా:** మరిపెడ మండలం నేతావత్ తండా సమీపంలో టాటా ఏసీ ని ఢీకొన్న లారీ... తీవ్రంగా గాయపడ్డ మరిపెడ కృష్ణ క్లాత్ స్టోర్ రామకృష్ణ.., పరిస్థితి విషమం ఖమ్మం హాస్పిటల్ కు తరలింపు..





## నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు


**తొలి అక్షరం/రాయికల్ మే 29:** రాయకల్ పట్టణంలోని ప్రగతి స్కూల్ సమీపంలో గల ప్రాంతానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు,వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 100కెవిఎ పంపిణీ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసినట్లు అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తుమ్మల తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజినల్ ఇంజనీర్ టి.సింధూర్ శర్మ,సబ్ ఇంజినీర్లు సంతోష్,రాజు,మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోర హనుమాండ్లు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ జిల్లాకి కొత్త డిఆర్‌డిఓ భాధ్యతలు



**తొలి అక్షరం/భూపాలపల్లి, మే 29 :**సిద్దిపేటలో అదనపు డిఆర్డిఓ గా పని చేస్తున్న బాలకృష్ణ, భూపాలపల్లి డిఆర్డిఓగా నియమితులయ్యారు. ఇక్కడ డిఆర్డిఓ గా పనిచేస్తున్న నరేష్ జగిత్యాల జడ్పి డిప్యూటీ, సీఈఓ గా బదిలీ అయ్యారు. నూతన డిఆర్డిఓ గా నియమితులైన బాలకృష్ణ బుధవారం, పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్చాన్ని అందచేశారు.


## వదువరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పి చైర్మన్ జక్కు శ్రీహర్షిణి



**తొలి అక్షరం/సిరోంచ, మే 29 :** మహారాష్ట్ర సిరాంచలోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మహదేవ్ పూర్ మాజీ సర్పంచ్, భీఆర్ఎస్ పార్టీ నాయకుడు శ్రీపతి బాపు కుమారుడు సుజిత్ వీణ వివాహ వేడుకల్లో నూతన వధూవరులను పాల్గొని ఆశీర్వదించిన మాజీ భూపాలపల్లి జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షురాలు జక్కు శ్రీహర్షిణి రాకేష్ దంపతులు.

## ఈ శ్రమ్ పోర్టల్‌లో కార్మికుల నమోదు ప్రక్రియ

**తొలి అక్షరం/మంథని:మే29:** మంథని పరిధిలో పనిచేసే కొరియర్,హెూమ్ సర్వీసెస్, ఫుడ్ డెలివరీ,ఏసీ టెక్నీషియన్లు,గ్రాఫిక్ డిజైనర్స్, వీడియో ఎడిటర్స్ వృత్తిరీత్యా విధి నిర్వహణలో తదితర విధులు నిర్వహించే కార్మికులు ఈ శ్రమ్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకోవాలని మంథని సహాయ కార్మిక శాఖ అధికారి డీ.రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ అమెజన్, ఫ్లిప్ కార్ట్, జోమాటో,స్విగ్గీ వంటి సంస్థలలో పనిచేసే వారిని గిగ్ కార్మికులుగా గుర్తిస్తూ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను వర్తింప చేస్తుందన్నారు. కార్మికులకు ఏమైనా సందేహాలుంటే హెల్ప్ లైన్ నెంబర్ 14434 కు పోన్ చేసి పరిష్కరించుకోవాలని వారు తెలిపారు..



# రోజు కూలీ 600,200పనిదినాల కోసం 30న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి

**• వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి యాదగిరి**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే29:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి యాదగిరి పిలుపునిచ్చారు. గురువారం రోజున ఆత్మకూరు (ఎం)మండల పరిధిలోని కాప్రాయపల్లి గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం యాదగిరి పాల్గొని మాట్లాడుతూ పనిచేస్తున్న కార్మికులకు వారం వారం కూలీ డబ్బులు ఎంత వస్తున్నదో తెలవకపోతే ఎట్లా అని అధికారులను ప్రశ్నించారు. పేస్లిపులు ఇవ్వకపోవడం, జాబ్ కార్డులో రాయకపోవడంతో ఉపాధి హామీ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా వారం వారం ఎన్ని డబ్బులు వస్తున్నాయో కార్మికులకు తెలియజేయాలని డిమాండ్ చేసినారు.



కార్మికులు త్రాగడానికి గ్రామపంచాయతీల ద్వారా నీళ్లు ఇవ్వాలని ఉన్న జిల్లా వ్యాప్తంగా 99% గ్రామాలలో నీళ్లు అందించడం లేదని అన్నారు. కార్మికులు పనిచేస్తే కేవలం 150 నుంచి 200 రూపాయలు దాటడం లేదని ప్రభుత్వం నిర్ణయించిన కనీస కూలీ 307 రూపాయలన్నా కోలతలతో సంబంధం లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 30న ఉపాధి హామీ కార్మికులకు 600 కూలీ కోసం, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కోసం, పట్టణాలలో ఉపాధి హామీ పనులను పెట్టాలని, పని ప్రదేశంలో తాగడానికి నీళ్లు, నీడ కోసం టెంటు, పని ప్రదేశంలో మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, గతంలో పనిచేసి పేర్లు తొలగించిన వారిని, నూతనంగా దరఖాస్తు పెట్టుకున్న వారికి జాబ్ కార్డులు ఇవ్వాలని, ప్రమాదంలో చనిపోతే 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, కార్మికులకు పనిముట్లు ఇవ్వాలని, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వేతనాలు పెంచాలని, వాచర్లను సీనియర్ మేట్లను గుర్తించి అవకాశమున్న కాడ ఫీల్డ్ అసిస్టెంట్లుగా పెట్టాలని డిమాండ్స్ తో నిర్వహిస్తున్న ధర్నాలు ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని యాదగిరి కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో చేతి వృత్తి దారుల మండల కన్వీనర్ వేముల బిక్షం, గీత కార్మిక మండలం సభ్యులు పొన్నగాని బిక్షపతి, ఆవాజ్ మండల కమిటీ సభ్యులు ఎండి ముజ్జు, శంకర్ రెడ్డి ,బండ ముత్తయ్య, పొన్నగాని లక్ష్మీ, సుగుణమ్మ, స్వప్న, మంగమ్మ, బండ సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మే31న ఛలో వరంగల్

**• భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ**

**• భారత అత్యున్నత పౌర పురస్కారం పద్మశ్రీ పొందడం మాదిగ,పీడిత జాతుల ఆత్మగౌరవానికి,సామజిక ఉద్యమానికి అండగా నిలిచిన సమాజానికి దక్కిన గౌరవం**

**• మే 31 న ఛలో వరంగల్..**

**• పద్మశ్రీ అవార్డు తీసుకొని డిల్లీ నుండి వరంగల్ కు విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగకు స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున కదలిరండి**

**• ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే29:** భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకోవడం మాదిగ,పీడిత జాతులకు, సామాజిక ఉద్యమానికి





అండగా నిలిచిన సమాజానికి దక్కిన గౌరవమని ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు న్నర దశాబ్దాల ప్రజా జీవితం మూడు దశాబ్దాల సామాజిక ఉద్యమ ప్రస్థానం మంద కృష్ణ మాదిగ నాయకత్వం చూసి గర్వప డుతున్నాం అనిమంద కృష్ణ మాదిగ కార్యకర్తలుగా తలెత్తుకొని ప్రకటించుంటున్నాం అని అన్నారు. ఈ నెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగకి ఘన స్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల శ్రేణులు జిల్లాలోని అన్ని మండలాల నుండి పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని అన్నారు.అదే రోజు వరంగల్ లో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని పెద్ద ఎత్తున తరలాలని పిలుపు నివ్వడం జరిగింది.

# వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలి

**• జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే29:** వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలనీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వరంగల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన జిల్లాలోని పల్లెదవ ఖానా డాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహి నిర్వహించడం జరిగింది.ఈ సమీక్ష సమావేశంలో డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ.... ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా సమయపాలన పాటించి విధులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు.సమయభావము పాటించని సిబ్బంది పైన సీసీఎల్ ప్రకారం చర్యలు తీసుకొని పై అధికారులకు తెలియజేస్తామని హెచ్చరించారు. డిప్యూటీ డిఎంఎచ్ఓ డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ...ప్రతి ఇండికేటర్ ను అప్డేట్ చేయాలని మాతా శిశు సంరక్షణలో వ్యాధి నిరోధక టీకాలను అందరికీ అందించాలని తెలిపారు.డాక్టర్ అర్చన మాట్లాడుతూ.. మాతాశిశు సంరక్షణకు ప్రతి గర్భిణీ ని నమోదు చేసి వారికి అందించవలసిన సేవలు సమయపాలనతో అందించాలని అన్నారు.ప్రభుత్వ హాస్పిటల్లో ప్రసవాలు జరిగేటట్లు చూడాలని కోరారు.డాక్టర్ ఆచార్య మాట్లాడుతూ...ఇన్సెంటిఫైడ్ టీబి క్యాంపియన్ జరుగుతున్నది ఇందుకోసం ముందుగా అన్ని గ్రామాలలో 60 సంవత్సరాలు పైబడిన వారు డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు,పొగ తాగే వారు,మద్యం సేవించేవారు, గత ఐదు సంవత్సరాల టీబి వ్యాధిగ్రస్తులను వారి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి వారికీ టీబి పరీక్షలు నిర్వహించాలని టిబి పాజిటివ్ ఉన్నవారికి





వెంటనే ట్రీట్మెంట్ మొదలు పెట్టాలని కోరారు.జిల్లా ఎయిడ్స్ మేనేజర్ స్వప్న మాదిరి మాట్లాడుతూ... తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డైరెక్టర్ హైమావతి ఆదేశాల మేరకు నేడు వరంగల్ జిల్లాలో మొబైల్ ఎల్ఈడి వ్యాన్ ద్వారా హెచ్ఐవి, ఎస్టిఐ సంపూర్ణ సమరక్షణ కేంద్రాల ప్రదర్శన నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల డాక్టర్లు అందరూ ప్రతి గర్భవతికి పరీక్షలు చేసి మొదటి మూడు నెలలలోనే వారి కి హెచ్ఐవి ఉన్నది లేనిది నోటిఫై చేయాలని తెలిపారు.ఎవరైనా పాజిటివ్ వచ్చినట్లయితే వారికి తగిన చికిత్సలు అందించడము జరుగుతున్నదని వివరించినారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ,డాక్టర్ ప్రకాష్ డి ఐ ఓ వరంగల్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన, జిల్లాలోని అన్ని పల్లెదావకాన డాక్టర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్,ఎయిడ్స్ మేనేజర్ స్వప్న మాదిరి, డిఎండీవో కమలాకర్, హెచ్ఈఓ శ్రీనివాస్, సంపూర్ణ సంరక్షణ కేంద్ర సిబ్బంది సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# విరాట్‌కు ఏది ఉత్తమమో తెలుసు

**● మాజీ ప్లేయర్ హర్భజన్ సింగ్**



టీమ్ఇండియా సూపర్ స్టార్ విరాట్ కోహ్లీ టెస్టు రిటైర్మెంట్ ప్రకటనతో యావత్ క్రికెట్ ప్రపంచం షాక్‌కు గురైంది. అకస్మాత్తుగా ఎందుకు రిటైర్ అయ్యాడని మాజీలు సైతం ఆశ్చర్యపోయారు. అయితే విరాట్ నిర్ణయం క్రికెట్ ఫ్యాన్స్‌తోపాటు మాజీ ప్లేయర్ హర్భజన్ సింగ్ 8ఏళ్ల కూతురు హినయాను కూడా బాధించిందట! అవును, ఈ విషయాన్ని భజ్జీనే స్వయంగా వెల్లడించాడు. ఇటీవల బాలీవుడ్ మీడియాతో మాట్లాడిన హర్భజన్, విరాట్‌తో జరిగిన సంభాషణను రివీల్ చేశాడు.టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన అనంతరం తాను విరాట్ కోహ్లీతో మాట్లాడినట్లు చెప్పాడు. ఎందుకు ఇలా చేశావు అని కూడా అడిగానని అన్నాడు. అయితే ఇదే విషయంపై తన కూతురూ కూడా మాట్లాడిందట. 'డాడీ, విరాట్ ఎందుకు రిటైర్ అయ్యాడు' అంటూ తనను అడిగిందట. అంతటితో ఆగకుండా, తనే స్వయంగా విరాట్?కు మెసేజ్ చేసిందని భజ్జీ చెప్పాడు.'నేను విరాట్‌ను అడిగాను, ఎందుకిలా చేశావని. అయితే విరాట్ ఎందుకు రిటైర్ అయ్యాడని నా కూతురు హినయ నన్ను ప్రశ్నించింది. అలాగే ఏకంగా విరాట్?కే మెసేజ్ చేసింది. 'దిస్ ఈజ్ హినాయ. విరాట్, నువ్వు ఎందుకు రిటైర్ అయ్యావు?' అని అడిగింది, దీనికి విరాట్ కూడా స్పందించాడు. 'బేటా, ఇట్స్ టైం' అని రిప్లై ఇచ్చాడు. విరాట్?కు ఏది ఉత్తమమో తెలుసు' అని హర్భజన్ పేర్కొన్నాడు.అలాగే టీమ్ఇండియా కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గురించి కూడా హర్భజన్ మాట్లాడాడు. ఇది సరైన ఎంపికేనని అన్నాడు. కానీ, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేని ఇంగ్లాండ్ పర్యటన యువ భారత్?కు కఠిన సవాల్ విసురుతుందని చెప్పాడు. 'ఇంగ్లాండ్ టూర్? కఠిన సవాళ్లతో కూడుకున్నది. రోహిత్, విరాట్ లేకుండా సిరీస్ నెగ్గడం యువ జట్టుకు అంత ఈజీ కాదు. అయితే కొందరికి నేనిచ్చే సలహా ఏంటంటే, పర్యటన ఇంకా ప్రారంభం కాలేదు. అందుకే ఇప్పుడే ఓ అంచనాకు రూకూడదు. ఒకవేళ మ్యాచుల్లో ఓడినా ఫర్వాలేదు. ఎందుకంటే వారు నేర్చుకుంటారు. కానీ గిల్, పంత్ బృందం అద్భుతంగా ఆడుతుందని అనుకుంటున్నా' అని భజ్జీ వ్యాఖ్యానించాడు.

# ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం



**● తొర్రూరు తహశీల్దార్ శ్రీనివాస్**

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే29: తొర్రూరు ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని తొర్రూరు తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రగతి సేవా సమితి మరియు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి హైదారాబాద్ వారి సహకారంతో స్తానిక లయన్స్ క్లబ్ లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా, అతిథులుగా లయన్స్ క్లబ్ బాధ్యులు డాక్టర్ రాజేందర్ రెడ్డి, క్లబ్ చైర్మన్ సి హెచ్ నవీన్,ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ లు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పేదవారి కోసం శంకర్ కంటి, హాస్పిటల్ హైదరాబాద్ వారి సహకారంతో ఎంతోమంది పేద నిరుపేదలకు కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయించడం ఆనందకరమణి కొనియాడారు. అనంతరం డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.... గతంలో కూడా ఎంత మంది పేదలకు కంటి ఆపరేషన్లు ఇతర,జనరల్ హెల్త్ క్యాంపులు పెట్టామని పేదవారి కోసం ముందు వరుస లో లైన్స్ క్లబ్ ఎప్పుడు ఉంటదని అన్నారు. ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాను మాట్లాడుతూ.... ఇప్పటి వరకు 8 మండలాలలో శంకర కంటి ఆస్పత్రి వారి సహకారంతో పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్ లు సుమారు 1000 మందికి పైగా చేయించామని ఇంకా ఎన్నో పేదల కోసం కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.గత 30 సంవత్సరాలుగా వికలాంగుల కోసం, రైతుల కోసం,మహిళా సంఘాలతో కలిసి పని చేసామని కొనియాడారు.లైన్స్ క్లబ్ చైర్మన్ సిహెచ్ నవీన్ పేద నిరుపేదల కోసం లైన్స్ క్లబ్ ప్రతి పేదవాడికి సహాయ సహకారాలు చేస్తూ ఇలాంటి సామాజిక కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేస్తామని అన్నారు. ఈరోజు క్యాంపులో 97 మంది పరీక్షలు చేయించుకోగా 38 మంది శంకర కంటి ఆసుపత్రికి ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి,లైన్స్ క్లబ్ జనరల్ సెక్రెటరీ తమ్మినేని రమేష్,ట్రెజరర్ బోనగిరి శంకర్,లైన్స్ క్లబ్ మెడికల్ హెల్త్ ఇన్చార్జి ఎం.కోటయ్య,ప్రగతి సేవా సమితి తొర్రూరు మండల కోఆర్డినేటర్,క్యాంపు నిర్వహణ అధికారి చెడపాక వెంకన్న,కొడకండ్ల మండల కోఆర్డినేటర్ వేల్పుగొండ ఉపేందర్,ప్రగతి సేవా సమితి విలేజ్ కోఆర్డినేటర్లు అంజయ్య,సువర్ణ, సంతోష, శ్రీలత, వాలంటీర్స్, మురళి,అశోక్,శంకర కంటి హాస్పిటల్, వారి బృందంలు పాల్గొన్నారు.

# బౌలింగ్‌కు అనుకూలంగా ఉండటంతోనే బౌలింగ్ ఎంచుకున్నా

**● ఆర్‌సీబీ కెప్టెన్ రజత్ పటీదార్**




ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో జరుగుతున్న క్వాలిఫయర్-1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉండటంతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని ఆర్‌సీబీ కెప్టెన్ రజత్ పటీదార్ అన్నాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. పిచ్ చూడటానికి చాలా కఠినంగా కనిపిస్తోంది. పిచ్ పూర్తిగా గడ్డితో కవర్ చేసింది ఉంది. వీలైనంత వరకు ఆరంభ ఓవర్లలోనే ఈ అడ్వాంటేజ్‌ను వాడుకోవడానికి ప్రయత్నిస్తాం. గత మ్యాచ్‌లో ప్రతీ ఒక్కరు 100 శాతం కంటే ఎక్కువ ఎఫర్ట్ పెట్టారు. జితేశ్, సాల్ట్, కోహ్లీ అసాధారణ ప్రదర్శన కనబర్చారు. తుది జట్టులో ఒక మార్పు చేశాం. నువాన్ తుషారా స్థానంలో హాజెల్ వుడ్ తిరిగొచ్చాడు.'అని రజత్ పటీదార్ చెప్పుకొచ్చాడు.మరోవైపు టాస్ గెలిచినా తాము ముందుగా బ్యాటింగ్ చేసేవాళ్లమని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. 'మేం ముందుగా బ్యాటింగే చేయాలనుకున్నాం. ఇక్కడి రికార్డ్స్ ముందుగా బ్యాటింగ్ చేసిన జట్లకే అనుకూలంగా ఉన్నాయి. కాబట్టి మాకు విజయం దక్కుతుందనే ఆశతో ఉన్నాను. ప్రేక్షకుల నుంచి మద్దతు అవసరం. వారి అరుపులు మాకు శక్తినిస్తాయి. మా ఓపెనర్ల ఫియర్‌లెస్ గేమ్ అద్భుతం. మార్కో జాన్సెన్ స్థానంలో అజ్మతుల్లా ఆడుతున్నాడు.'అని శ్రేయస్ అయ్యర్ తెలిపాడు.తుది జట్లు:పంజాబ్ కింగ్స్: ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, జోష్ ఇంగ్లిస్(కీపర్), శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), నెహాల్ వధేరా, శశాంక్ సింగ్, మార్కస్ స్టోయినిస్, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, హర్‌ప్రీత్ బ్రార్, అర్ష్‌దీప్ సింగ్, కైల్ జేమీసన్ఆర్‌సీబీ: విరాట్ కోహ్లీ, ఫిలిప్ సాల్ట్, రజత్ పాటిదార్(కెప్టెన్), లియామ్ లివింగ్‌స్టోన్, జితేష్ శర్మ(కీపర్), రొమారియో షెపర్డ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, యష్ దయాల్, జోష్ హేజిల్‌వుడ్, సుయాష్ శర్మ.

# ఏంచేసినా పంజాబ్‌ని మాత్రం ఓడించలేరు!

**- మాథ్యూ హేడెన్ కీలక వ్యాఖ్యలు**

ముఖ్యమైన క్వాలిఫయర్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడేందుకు సిద్ధంగా ఉన్న పంజాబ్ కింగ్స్ జట్టు, 11 సంవత్సరాల తర్వాత తొలిసారి ఐపీఎల్ ప్లేఆఫ్స్‌లో అడుగుపెడుతోంది. ఈ భారీ పోరుకు ముందు పంజాబ్ కింగ్స్ విజయంపై చాలా మంది విశ్లేషకులు విశ్వాసం వ్యక్తం చేస్తుండగా, ప్రముఖ క్రికెట్ కామెంటేటర్, ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ మాథ్యూ హేడెన్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. పంజాబ్ కింగ్స్ జట్టు ప్రస్తుతం అత్యుత్తమ సమన్వయంతో ఆడుతోందని, వారి బ్యాటింగ్, బౌలింగ్ లైనప్స్ రెండూ సమతుల్యంగా ఉండటమే విజయాలకు కారణమని హేడెన్ అభిప్రాయపడ్డాడు. హేడెన్ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ టైమ్స్ ఆఫ్ ఇండియాకు రాసిన కాలమ్‌లో, పంజాబ్ జట్టు ఇప్పుడు ఉత్సాహంతో కాకుండా, పూర్తి ఆత్మవిశ్వాసంతో క్వాలిఫయర్ మ్యాచ్‌కు అడుగుపెడుతోందని పేర్కొన్నాడు. ముఖ్యంగా ఢిల్లీపై పొందిన గెలుపు, పంజాబ్ సీజన్‌లోని మిగిలిన జట్లతో పోలిస్తే అత్యుత్తమ ప్రదర్శన చూపించిందని హేడెన్ స్పష్టం చేశాడు. "వారి ఓపెనర్లు చాలా ప్రభావవంతంగా ఆడుతున్నారు, బౌలింగ్ యూనిట్ ఫామ్‌లో ఉంది, జట్టు మొత్తం సమర్థవంతంగా ముందుకెళ్తోంది" అంటూ హేడెన్ ప్రశంసలు కురిపించాడు. పంజాబ్‌ను వెనక్కి నెట్టడం నిజంగా చాలా కష్టమని ఆయన అభిప్రాయపడ్డాడు.ఇక శ్రేయస్ అయ్యర్ నాయకత్వాన్ని కూడా హేడెన్ ప్రత్యేకంగా ప్రశంసించాడు. "శ్రేయస్ జట్టుతో గొప్ప సమన్వయం కలిగి ఉన్నాడు. యువ ఆటగాళ్లను చక్కగా నిర్వహిస్తున్నాడు. అతని నాయకత్వంలో జట్టు మంచి నిర్ణయాలు తీసుకుంటోంది" అని ఆయన అన్నాడు. పంజాబ్ జట్టులోని ఆటగాళ్లు వ్యక్తిగతంగా కూడా అత్యుత్తమ స్థాయిలో ఉన్నారని హేడెన్ అభిప్రాయపడ్డాడు.



# ఎస్ఆర్‌హెచ్ నుంచి 5గురు ఔట్..

ఐపీఎల్ 2025 సీజన్ ముగిసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిరాశాజనకమైన ప్రదర్శన తర్వాత, 2026 మెగా వేలానికి ముందు జట్టులో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. జట్టు కూర్పును బలోపేతం చేసుకోవడానికి, కొంతమంది ఆటగాళ్లను విడుదల చేయాలని జట్టు యాజమాన్యం భావిస్తోంది. గత సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించని లేదా అధిక ధర పలికిన ఆటగాళ్లను రిలీజ్ చేసే అవకాశం ఉంది. పీఎల్ 2025 వేలంలో షమీని సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 10 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలు, గత సీజన్‌లో పేలవమైన ప్రదర్శన కారణంగా అతను ఆశించిన ప్రభావం చూపలేకపోయాడు. 9 మ్యాచ్‌లలో 6 వికెట్లు మాత్రమే తీసి, 11.23 ఎకానమీ రేటుతో పరుగులు సమర్పించుకున్నాడు. అతని అధిక ధర, ప్రస్తుత ఫామ్ దృష్ట్యా, %బా=ఎ% అతనిని విడుదల చేసి, యువ భారతీయ పేసర్లపై పెట్టుబడి పెట్టాలని చూస్తోంది. ఆస్ట్రేలియా స్పిన్నర్ ఆడమ్ జంపాను రూ. 2.40 కోట్లకు కొనుగోలు చేసింది. స్పిన్ విభాగాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో జంపాను తీసుకున్నప్పటికీ, అతను ప్రభావం చూపలేకపోయాడు. 2025లో కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడి, 8 ఓవర్లలో 94 పరుగులు ఇచ్చి 2 వికెట్లు మాత్రమే తీశాడు. అతను త్వరగా గాయపడటం, అతని పేలవమైన ఫామ్ జట్టుకు భారంగా మారాయి.తీష్ కుమార్ రెడ్డిని రూ. 8 కోట్లకు అట్టిపెట్టుకుంది. అతను గత సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శన చేసినప్పటికీ, 2025 సీజన్‌లో మాత్రం నిలకడగా రాణించలేకపోయాడు. బ్యాటింగ్‌లో 11 మ్యాచ్‌లలో 178 పరుగులు మాత్రమే చేసి, బంతితో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. అతని అధిక రిటెన్షన్ ధరను పరిగణనలోకి తీసుకుంటే, జట్టు బలోపేతం కోసం నితీష్‌ను విడుదల చేసే అవకాశం ఉంది.వికెట్ కీపర్-బ్యాటర్ ఇషాన్ కిషన్ ను సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 11.25 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, అతను 2025 సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఒక మ్యాచ్‌లో సెంచరీ మినహా, మిగిలిన మ్యాచ్‌లలో చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. అతని అధిక ధర, అస్థిరమైన ఫామ్ కారణంగా, అతనిని విడుదల చేసి, కొత్త ఓపెనింగ్ లేదా వికెట్ కీపింగ్ ఆప్షన్ కోసం వెతికే అవకాశం ఉంది.బ్యాట్స్‌మెన్ అభినవ్ మనోహర్‌ను రూ. 3.2 కోట్లకు కొనుగోలు చేసింది. అతను 2025 సీజన్‌లో 7 మ్యాచ్‌లలో కేవలం 61 పరుగులు మాత్రమే చేశాడు. ఈ మధ్యకాలంలో అతని ప్రదర్శన అంతగా ఆకట్టుకోలేదు. కాబట్టి, సన్‌రైజర్స్ హైదరాబాద్ అతని స్థానంలో మెరుగైన ప్రత్యామ్నాయాలను అన్వేషించే అవకాశం ఉంది.ఈ ఆటగాళ్లను విడుదల చేయడం ద్వారా తమ పర్స్‌ను పెంచుకొని, 2026 మెగా వేలంలో జట్టును మరింత బలోపేతం చేసుకోవాలని చూస్తోంది. ముఖ్యంగా భారతీయ బౌలర్లు, ఆల్‌రౌండర్లపై దృష్టి సారించే అవకాశం ఉంది.

# శ్రేయస్‌కు తీవ్ర అన్యాయం

**● మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్**

ఇంగ్లాండ్ పర్యటన కోసం ఎంపిక చేసిన భారత జట్టుపై పలు ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా కొంతమంది ప్లేయర్లను ఎంపిక చేయకపోవడం, సర్ప్రైజింగ్ గా మరికొంతమందిని ఎంపిక చేయడం విచిత్రంగా ఉంది. అసలు ఆటగాళ్లను ఇంత ముఖ్యమైన పర్యటనకు ఏ బేస్ పై ఎంపిక చేశారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా అటు దేశవాళీల్లోనూ, ఇటు వన్డేల్లో, ఐపీఎల్లో చక్కగా రాణిస్తున్న శ్రేయస్ అయ్యర్ ను పక్కన పెట్టడంపై మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ అసంతృప్తి వ్యకతం చేశాడు. అన్ని ఫార్మాట్లలో శ్రేయస్ బాగా ఆడుతున్నాడని, అలాంటి ఆటగాడిని పక్కన పెట్టడం ఏంటని ప్రశ్నిస్తున్నాడు. ఇక ఏ గణాంకాలు తీసుకుని శ్రేయస్ ను పక్కన పెట్టారని అడుగుతున్నాడు. అదే సమయంలో జట్టులోకి నూతనంగా ఎంపికైన గుజరాత్ టైటాన్స్ బ్యాటర్ సాయి సుదర్శన్ పై చర్చను లేవనెత్తాడు. నిజానికి సుదర్శన్ చాలా మంచి ఆటగాడని, ఐపీఎల్లో సత్తా చాటి ఆరెంజ్ క్యాప్ ను సొంతం చేసుకున్నాడని కైఫ్ గుర్తు చేశాడు. కేవలం ఐపీఎల్ ప్రదర్శననే ఇంగ్లాండ్ టూరుకు గీటురాయిగా తీసుకోవద్దని, అతని రెడ్ బాల్ ఫార్మాట్ ప్రదర్శనను కూడా చూడాలని హితవు పలికాడు. ఒకవేళ ఐపీఎల్ ప్రదర్శనే గీటురాయి అనుకుంటే శ్రేయస్ కూడా బాగా రాణించాడని, అటు పంజాబ్ కెప్టెన్ గా వ్యవహరించి, 11 ఏళ్ల తర్వాత ప్లే ఆఫ్స్ కు తీసుకొచ్చిన విషయాన్ని స్పష్టం చేశాడు. అసలు సెలెక్టర్లు ఏ బేసిస్ పై ఆటగాళ్లను ఎంపిక చేస్తున్నారని ప్రశ్నించాడు. బీసీసీఐ, సెలెక్టర్లు ద్వంద్వ వైఖరితో నిర్ణయాలు తీసుకున్నారని దుయ్యబట్టాడు.ఇక 11 ఏళ్ల తర్వాత ఐపీఎల్ ప్లే ఆఫ్స్ కు క్వాలిఫై అవడంపై పంజాబ్ జట్టు కెప్టెన్ శ్రేయస్ అనందం వ్యక్తం చేశాడు.



ముఖ్యంగా హెడ్ కోచ్ రికీ పాంటింగ్ తనకు కావాల్సినంత ఫ్రీడమ్ ఇవ్వడంతోనే ఈ ఘనత సాధ్యమైందని పేర్కొన్నాడు. నిర్ణయాలను సొంతంగా తీసుకునే స్వేచ్ఛను ఇచ్చాడని, దీంతో తను చాలా ఫ్రీగా పని చేశానని పేర్కొన్నాడు. మరోవైపు ఈ సీజన్ లో అదరగొట్టిన పంజాబ్.. 9 విజయాలతో ఓవరాల్ గా 19 పాయింట్లతో లీగ్ టేబుల్లో టాప్ లో నిలిచింది. దీంతో క్వాలిఫయర్ 1కు అర్హత సాధించింది. గురువారం జరిగే క్వాలిఫయర్ 1లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టు ఫైనల్ చేరగా.. మరో జట్టు క్వాలిఫయర్ 2 ఆడుతుంది. ఇక ఎలిమినేటర్ మ్యాచ్ లో భాగంగా ఈనెల 30న ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ లో ఓడిన జట్టు టోర్నీ నుంచి నిష్క్రమిస్తుండగా, గెలిచిన జట్టు క్వాలిఫయర్ 2 ఆడుతుంది. ఇక ప్లే ఆఫ్స్ కు చేరిన నాలుగు జట్లలో ముంబై ఇండియన్స్ ఐదుసార్ల చాంపియన్ గా నిలవగా, గుజరాత్ టైటాన్స్ ఒక్కసారి టైటిల్ కొట్టింది. మూడుసార్లు ఆర్సీబీ, ఒక్కసారి పంజాబ్ కింగ్స్ రన్నరప్ తోనే సరిపెట్టు కున్నాయి.




# హరిహర వీరమల్లు కోసం పవన్ తపన


**• ఏకబిగిన నాలుగు గంటలు డబ్బింగ్**

అగ్ర కథానాయకుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన సినిమాల వేగాన్ని పెంచారు. ఇప్పటికే 'హరిహర వీరమల్లు' షూటింగ్ పూర్తి కాగా, ఇందుకు సంబంధించిన డబ్బింగ్‌ను కూడా పూర్తి చేశారు. ఇందుకోసం నాలుగు గంటలు ఏకబిగిన డబ్బింగ్ చెప్పేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం అప్‌డేట్‌ను పంచుకుంది. హరి హర వీరమల్లు' డబ్బింగ్‌ను అన్‌స్టాపబుల్ ఫోకస్, ఫైర్‌తో పవన్‌కల్యాణ్ పూర్తి చేశారు. ఆయనకున్న బిజీ షెడ్యూల్ కారణంగా రాత్రి 10 గంటలకు డబ్బింగ్ మొదలవగా ఏకధాటిగా నాలుగు గంటల్లో పూర్తి చేశారు.పవర్ తుపానుకు సిద్ధంగా ఉండండి. జూన్ 12న మీ ఉత్తేజం ఉరకలేస్తుంది' అని చిత్ర బృందం పేర్కొంది. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీలో పవన్‌కల్యాణ్ పోరాట యోధుడిగా కనిపించనున్నారు. నిధి అగర్వాల్ కథానాయిక. కొన్నేళ్లుగా వాయిదా పడుతూ వచ్చిన ఈ చిత్రం ఎట్టకేలకు పూర్తయింది. క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించిన ఈ మూవీలో బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1- స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది.

## గద్దర్ అవార్డులతో చిత్ర సంస్థల అభినందనలు

**- అవార్డులు దక్కినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

తెలంగాణ ప్రభుత్వానికి టాలీవుడ్ నిర్మాణసంస్థలు కృతజ్ఞతలు తెలిపాయి. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం గద్దర్ అవార్డును ప్రకటించింది. ఇందులో పలు సినిమాలు అవార్డులను సొంతం చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఎక్స్ వేదికగా నిర్మాణసంస్థలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ పోస్ట్‌లు పెట్టాయి. సీఎం రేవంత్‌రెడ్డికి దర్శక, నిర్మాతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గద్దర్ అవార్డుల్లో లక్కీ భాస్కర్ సినిమా హవా చూపింది. ఏకంగా నాలుగు అవార్డులను (ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు, ఉత్తమ స్క్రీన్‌ప్లే, ఉత్తమ ఎడిటర్) సొంతం చేసుకుంది. ఇది టీమ్‌కు ఎంతో గర్వకారణమని నిర్మాణసంస్థ పేర్కొంది. ఈ సినిమాను ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పింది. అలాగే తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. ఉత్తమ చిత్రంగా 'కల్కి 2898 ఏడీ' అవార్డును సొంతం చేసుకుంది. దీనిపై నిర్మాణసంస్థ వైజయంతీ మూవీస్ పోస్ట్ పెట్టింది. చిత్ర బృందాన్ని ప్రోత్సహించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది. ఉత్తమ పరిచయ దర్శకుడిగా 'కమిటీ- కుర్రాళ్లు'కు గాను యధువంశీ అవార్డును సొంతం చేసుకున్నారు. వంశీకి అవార్డు ఇచ్చినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్ చెబుతూ నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పిక్చర్ పోస్ట్ పెట్టింది. 'కమిటీ- కుర్రాళ్లు టీమ్‌కు ఇదో ఒక మైలురాయి. తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి, సినిమాటోగ్రఫీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మా కృతజ్ఞతలు. మా శ్రమను గుర్తించిన గద్దర్ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ సభ్యులకు ధన్యవాదాలు. ఈ గుర్తింపు మా గౌరవాన్ని మరింత పెంచిందని పేర్కొంది. ఇక 'ఆయ్' సినిమా ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా నిలిచింది. దీంతో చిత్రబృందం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేమని పేర్కొంది.








# మహేశ్ ఖలేజా నేడు రీ రిలీజ్

**• నష్టాలను పూడ్చుకుంటామన్న నిర్మాత కళ్యాణ్**

మహేశ్ బాబు కెరీర్‌లో భారీ అంచనాల మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టిన సినిమాల్లో ఖలేజా ఒకటి. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మే 30న రీ రిలీజ్ కానుంది. సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా దీనిని రీ రిలీజ్ చేస్తున్నారు. సినిమా విడుదలైన చాలా ఏండ్లు అయినప్పటికీ ఈ చిత్రానికి సెఫరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. రీ రిలీజ్‌పై ప్రీ సేల్స్ అంశంలో సరికొత్త బెంచ్‌మార్క్ నమోదు చేసి అభిమానుల్లో మరింత క్యూరియాసిటీని పెంచేస్తుంది. ఖలేజా రీ రిలీజ్ చేస్తున్న నేపథ్యంలో ఇటీవల మూవీ నిర్మాతల్లో ఒకరైన సీ కల్యాణ్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం నెట్టంట వైరల్ అవుతున్నాయి. 2010లో సినిమా ఒరిజినల్ రిలీజ్ గురించి ఆయన మాట్లాడుతూ.. బాక్సాఫీస్ వద్ద మహేశ్ బాబు అభిమానులే స్వయంగా సినిమాను చంపేశారంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు. మహేశ్ బాబు అభిమానులు ప్రత్యేక అంచనాలతో థియేటర్లకు వచ్చారు. అయితే సినిమా చూసిన తర్వాత అంచనాలు అందుకోలేకపోవడంతో నిరాశే మిగిలిందంటూ చెప్పుకొచ్చారు. ఆ సమయంలో చాలా మంది అభిమానులు వ్యక్తిగతంగా విమర్శించారు. ఆ అభిమానులే బిగ్ స్క్రీన్‌పై మరోసారి సినిమా చూసేందుకు ఎదురుచూస్తున్నారు. బహుశా ఖలేజా బాకీ బడ్డది కేవలం 15 ఏండ్ల తర్వాతే తిరిగి చెల్లించాలని రాసి పెట్టుందేమోనన్నారు సీ కల్యాణ్. గతంలో మిస్సయిన గుర్తింపు రీ రిలీజ్ అయిన తర్వాత అయినా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో అనుష్కా శెట్టి, ప్రకాశ్ రాజ్, బ్రహ్మానందం, అలీ, సునిల్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## కన్నప్ప హార్డ్ డిస్క్ మిస్సింగ్.. అతనికి పోలీసుల నోటీసులు..!

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప చిత్రం మరి కొద్ది రోజులలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో మోహన్ బాబు, అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్ లాల్, కాజల్ అగర్వాల్ వంటి స్టార్స్ కీలక పాత్రలలో నటిస్తుండడంతో మూవీపై అంచనాలు భారీగా ఉన్నాయి. ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయగా, ఎం.మోహన్ బాబు భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేసారు. ఇక ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అయితే రీసెంట్‌గా 'కన్నప్ప' చిత్రానికి సంబంధించి పలు కీలక సన్నివేశాలు ఉన్న హార్డ్ డిస్క్ మాయం అయినట్లు చిత్రబృందం గుర్తించింది.దాంతో చిత్ర ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ విజయ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నిర్మాణ సంస్థ 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ ఉద్యోగుల పైన కేసు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. తాజాగా ఈ కేసులో కీలకమైన ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ విజయ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. రెండు రోజులలో దర్యాప్తు అధికారి ఎదుట ఆధారాలతో విచారణకి హాజరు కావాలని పేర్కొన్నారు.మరోవైపు షూటింగ్ జరిగిన ప్రదేశంలో పనిచేసిన సిబ్బందితో పాటు, కీలక వ్యక్తుల నుండి కూడా పూర్తి వివరాలు సేకరించే ప్రయత్నం చేస్తున్నారు.అయితే భారీ బడ్జెట్ చిత్రానికి సంబంధించిన ఫుటేజ్ ఎలా ఇలా మిస్సవుతుంది? యూనిట్ భద్రతపై ఏమాత్రం జాగ్రత్తలు తీసుకోలేదా? అనే ప్రశ్నలు అందరి మదిలో మెదులుతున్నాయి. కాశీ, కాళహస్తి వంటి పవిత్ర క్షేత్రాల్లో షూటింగ్ జరిపిన ఈ సినిమాకు భక్తి, శ్రద్ధతో కూడిన గుణగణాలున్నాయి. అలాంటి ప్రాజెక్ట్‌కు ఈ విఘాతం కలిగినందుకు విష్ణు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కన్నప్ప హార్డ్ డిస్క్ మిస్సింగ్ పబ్లిసిటీగా మారినా, చిత్ర యూనిట్‌ని మాత్రం తీవ్రంగా కలిచి వేస్తుంది. జూన్ 27న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు.

# రామాయణం యాక్షన్ సీన్స్

**• హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ గై నోరిస్ ఎంటర్**




భారతీయ సినీ ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఇతిహాసిక చిత్రం 'రామాయణం' . ప్రముఖ నటుడు, నిర్మాత రాకింగ్ స్టార్ యశ్ ఈ భారీ ప్రాజెక్టులో రావణుని పాత్రలో కనిపించబోతుండగా, రాముడిగా రణబీర్ సింగ్, సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. ఈ సినిమా కోసం హాలీవుడ్‌కు చెందిన ప్రఖ్యాత స్టంట్ డైరెక్టర్ గై నోరిస్ యాక్షన్ సీన్స్ చిత్రీకరిస్తున్నారు. గై నోరిస్ గతంలో 'మాడ్ మ్యాక్స్: ఫ్యూరీ రోడ్', 'ది సుసైడ్ స్క్వాడ్' వంటి హాలీవుడ్ బ్లాక్‌బస్టర్ చిత్రాలకు స్టంట్ కొరియోగ్రఫీ చేశారు. ఇప్పుడు ఆయన 'రామాయణం' కోసం ప్రత్యేకంగా భారతదేశానికి వచ్చి యాక్షన్ సన్నివేశాల రూపకల్పనలో నిమగ్నమయ్యారు. ఈ చిత్రం, భారతీయ పౌరాణిక గాథను ప్రపంచస్థాయిలో ఆవిష్కరించేందుకు రూపుదిద్దుకుంటోంది. యశ్ ఈ సినిమాలో నటుడిగా మాత్రమే కాకుండా సహనిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. చిత్రీకరణ మొదలైనప్పటి నుంచే యశ్ సృజనాత్మకంగా పూర్తిగా చొరవ చూపుతూ, ప్రతి అంశంలో భాగస్వామిగా మారారు. తాజాగా మేకర్స్ యాక్షన్ సన్నివేశాలకు సంబంధించిన చిత్రీకరణ ఫోటోలను విడుదల చేశారు. ఈ చిత్రాన్ని నితేష్ తివారీ డైరెక్ట్ చేస్తుండగా, నమిత్ మల్హోత్రాతో కలిసి యశ్ నిర్మిస్తున్నాడు. ఈ సినిమా మొదటి భాగం వచ్చే యేడాది దీపావళికి విడుదల కానుంది. రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేస్తారు.

# హోంబలే ఫిలిమ్స్‌తో హృతిక్ రోషన్ జోడీ

**- అధికారికంగా ప్రకటించిన చిత్ర నిర్మాణ సంస్థ**




కేజీఎఫ్, కాంతార, సలార్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో అగ్ర నిర్మాణ సంస్థగా ఎదిగిన హోంబాలే ఫిలిమ్స్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్‌తో కలిసి ఓ భారీ ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. ఈ మేరకు అధికారిక ప్రకటన వెలువడింది. ఈ కలయికపై సినీ వర్గాలతో పాటు-ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. హోంబాలే ఫిలిమ్స్ తమ సోషల్ మీడియా ఖాతాలో ఈ విషయాన్ని వెల్లడిస్తూ, హృతిక్ రోషన్‌కు ఘనంగా స్వాగతం పలికింది. అతడిని గ్రీక్ గాడ్ అని పిలుస్తారు. అతను హృదయాలను పరిపాలించాడు, పరిమితులను బద్దలు కొట్టాడు. నిజంగానే ఆయన ఒక అద్భుతం! హృతిక్ రోషన్‌ను హోంబాలే కుటుంబానికి స్వాగతించడానికి మేము గర్విస్తున్నాము. ఏళ్లుగా నిర్మాణంలో ఉన్న ఈ కలయిక, ధైర్యం, గొప్పదనం, కీర్తి కథను విప్పబోతోంది. ఇంటెన్సిటీ ఊహలను కలిసే చోట, బిగ్ బ్యాంగ్ ప్రారంభమవుతుందని ఆసక్తికరమైన క్యాప్షన్‌ను పోస్ట్ చేసింది. హృతిక్ రోషన్ కూడా ఈ భాగస్వామ్యం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. హోంబాలే ఫిలిమ్స్ ఎల్లప్పుడూ ప్రత్యేకమైన కథలకు నిలయమని, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమా అనుభవాన్ని అందించడానికి తాను ఎదురుచూస్తున్నానని తెలిపారు. ప్రస్తుతానికి, ఈ ప్రాజెక్ట్ గురించి పూర్తి వివరాలు వెల్లడి కాలేదు. దర్శకుడు, ఇతర నటీ-నటు-లు, సాంకేతిక నిపుణుల వివరాలను నిర్మాణ సంస్థ ఇంకా ప్రకటించలేదు. అయితే, ఈ చిత్రం పాన్ ఇండియా సినిమాగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది. హృతిక్ రోషన్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి 'వార్ 2' సినిమాలో నటిస్తున్నారు. మరోవైపు, హోంబాలే ఫిలిమ్స్ కూడా 'కాంతార: చాప్టర్ 1', ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న 'డ్రాగన్' వంటి ప్రతిష్టాత్మక చిత్రాలతో బిజీగా ఉంది. ఈ కొత్త ప్రాజెక్ట్ భారతీయ సినిమా పరిశ్రమలో కొత్త సంచలనం సృష్టించడం ఖాయమని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



## మౌనికతో పెళ్లి తర్వాత నన్ను ఫస్ట్ సపోర్ట్ చేసింది పవన్ అన్ననే: మనోజ్ కామెంట్స్

చాలా రోజుల తర్వాత మంచు మనోజ్ భైరవం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా పలు ఇంటర్వ్యూలలో పాల్గొంటూ అనేక ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంటున్నారు. మంచు మనోజ్ పర్సనల్ లైఫ్ చూస్తే ముందుగా ఆయన ప్రణతిను వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత ఆమెకి విడాకులు ఇచ్చి భూమా నాగిరెడ్డి కుమార్తె మౌనికని వివాహం చేసుకున్నారు. వారి వివాహంకి సంబంధించి ముందు నుండే ప్రచారాలు జరిగాయి. ఆ ప్రచారాన్నే నిజం చేశారు మనోజ్ దంపతులు.అయితే మౌనికని వివాహం చేసుకున్న తర్వాత మనోజ్ చెన్నైలో కొన్నాళ్లు నివసించాడు. ఆ విషయం గురించి తాజా ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు.